

www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి

రి.నెం. 119/2015

ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా

ఉచిత కళ్యాణ మండపం

స్వయం ఉపాధి శిక్షణ

ఉచిత రక్తదానము

ఉచిత న్యాయ సలహాలు

ఉచిత కంప్యూటర్ శిక్షణ

సంప్రదించవలసిన చిరునామా

ఆవుల విజయభాస్కర రెడ్డి

ఆళ్లగడ్డ

9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి ఆదివారం 05-03-2023 సంపుటి : 04 సంచిక : 167 పేజీలు : 4 వెల : రూ 3-00


జగన్ ఆశాభావం

# గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ సక్సెస్



విశాఖపట్టణం, మార్చి 4 గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 రెండోరోజు సదస్సులో ముగింపు ఉపన్యాసం చేశారు సీఎం వైయస్.జగన్. కేంద్ర మంత్రులు, వివిధ దేశాలకు చెందిన రాయబారులు, దౌత్యవేత్తలు, రాష్ట్ర మంత్రివర్గంలోని నా సహచరులు, వ్యాపార ప్రముఖులు మరియు పారిశ్రామిక ప్రతినిధులు, అధికారులందరికీ నమస్సులు. జీఐఎస్ విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు. విశాఖపట్నంలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సును విజయవంతం చేసిన మీ అందరికీ ధన్యవాదాలు. ఈ సదస్సు ద్వారా వచ్చిన ఆత్మవిశ్వాసం నన్ను ఉప్పొంగేలా చేసింది. రాష్ట్రంలో పెట్టుబడులు మరింత వృద్ధిచెందేందుకు మేం కృతనిశ్చయంతో ఉన్నాం. పారిశ్రామిక వేత్తలు, వ్యాపారస్తులు నిర్వహించే కార్యకలాపాలకు మా నుంచి చక్కటి మద్దతు, సహకారం ఉ ంటుంది. మీతో మా బంధం చాలా అమూల్యమైనది.రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి మరింత సానుకూల వాతావరణం కల్పించడానికి రెండు రోజులపాటు జరిగిన ఈ సదస్సు అద్భుతంగా ఉపయోగపడుతుంది. అంతేకాదు ఈ దిశగా చేస్తున్న ప్రయత్నాలను రెట్టింపు చేయడానికి ఈ సదస్సు కల్పించిన వాతావరణం ప్రోత్సాహాన్ని ఇస్తుంది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడున్నర సంవత్సరాల్లో ఆర్థిక వ్యవస్థ శర వేగంతో తిరిగి పుంజుకుంది. కోవిడ్ మహమ్మారి విస్తరించి, ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలమైన పరిస్థితుల్లో కూడా అనేక రంగాలకు మా ప్రభుత్వం సమయాను కూలంగా ప్రోత్సాహం ఇచ్చింది. సుపరిపాలన, సమర్థవంతమైన విధానాలు ఆర్థిక వ్యవస్థకు రక్షణగా నిలవడమే కాకుండా ద్రవ్యలోటును నియంత్రణలో ఉంచింది. అంతేకాకుండా వ్యాపారాలు ప్రమాదంలో పడకుండా చూసింది. ఇదే సమయంలో పారిశ్రామిక వేత్తలకు, వ్యాపారస్తులకు మరింత సానుకూల వాతావరణాన్ని కల్పించడానికి కోవిడ్ సమయంలో అత్యంత జాగరూకతతో వ్యవహరించి ఒక మార్గాన్ని ఏర్పాటు చేశాం. మౌలికసదుపాయాలను బలోపేతం చేయడమే కాకుండా, ఇంటర్నెట్, బ్రాడ్ బాండ్లను అందుబాటులోకి తీసుకువచ్చి యువతలో నైపుణ్యాలను మరింత బలోపేతం చేశాం.అత్యంత కీలక సమయంలో ఈ సదస్సును నిర్వహించాం. దేశీయ, విదేశీ పెట్టుబడిదారులు తమ పెట్టుబడులు పెట్టేందుకు అనుకూలమైన గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను రూపొందించడంలో ఈ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు కీలక పాత్ర పోషించినందుకు చాలా సంతోషిస్తున్నాను అన్నారు జగన్.

15 సెషన్లు- 100 మంది వక్తలు.

ఈ సదస్సులో భాగంగా వివిధ రంగాలపై 15 సెషన్లు నిర్వహించాం.100 మందికిపైగా మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌ను కున్న బలాలేంటో చెప్పారు. ఆటోమైబైల్? ఈవీ సెక్టార్, హెల్తకేర్? మెడికల్ ఎక్విప్‌మెంట్, రెన్యువబుల్ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్అమ్మెనియా, అగ్రి ప్రాససింగ్ మరియూ టూరిజం తదితర రంగాలు.. ఇందులో ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌తో సహకారంకోసం మరిన్ని అవకాశాలు అన్వేషించేందుకు యూఏఈ, నెదర్లాండ్స్, వియత్నాం, వెస్టన్ఆస్ట్రేలియాలతో మరో నాలుగు సెషన్లు కూడా నిర్వహించాం.సదస్సులో భాగంగా మేం పెట్టిన ఎగ్జిబిషన్ఏరీనా ప్రత్యేకంగా అందర్నీ ఆకట్టుకుంది. ఒక జిల్లా ? ఒక ఉత్పత్తి ( ఒన్ డిస్ట్రిక్ట్ ? ఒన్ ప్రొడక్ట్) థీమ్ఆధారంగా 137 స్టాళ్లను ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేశాం.గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు సందర్భంగా ఈరెండు రోజులపాటు కేంద్రం మంత్రులు, విదేశీ ప్రతినిధులు, దౌత్యవేత్తలు, రాయబారులు, దేశీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తలతో ముఖాముఖి చర్చలు జరపడం సంతోషంగా ఉంది.

ఈ సమావేశాలన్నీ అత్యంత ఫలప్రదంగా సాగాయి. పెట్టబడులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలిపేందుకు మేం చేస్తున్న ప్రయత్నాలు మంచి ఫలితాలను ఇవ్వడం సంతోషంగా ఉంది.

352 ఎంఓయూలు? రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు.

రాష్ట్రంతో భాగస్వామ్యానికి సంబంధించి మేం చూపిన ధృఢమైన నిబద్ధత కారణంగా, సానుకూల వ్యాపార పరిస్థితులు కారణంగా ఈ రెండు రోజుల సదస్సులో రూ. 13,05,663 కోట్ల పెట్టుబడికి సంబంధించి 352 అవగాహన ఒప్పందాలు కుదిరాయి. వీటివల్ల 6,03,223 మందికి పైగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

ఎనర్జీ రంగంలోనే రూ.8.84 లక్షల పెట్టుబడులు?

ఒక్క ఎనర్జీ రంగంలోనే రూ. 8,84,823 కోట్లకు సంబంధించి 40 అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకున్నాం. 1,90,268 మందికి దీనివల్ల ఉద్యోగాలు వస్తాయి.

ఐటీ రంగంలో?

ఐటీ మరియు ఐటీఈ రంగానికి సంబంధించి 56 ఒప్పందాలను కుదర్చుకున్నాం. వీటి విలువ రూ.25,587 కోట్లు. 1,04,442 మందికి ఉద్యోగాలు వస్తాయి.

టూరిజం రంగంలో 117 ఎంఓయూలు కుదుర్చుకున్నాం. రూ.22,096 కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. తద్వారా 30,787 మందికి ఉద్యోగాలు వస్తాయి.

రెన్యువబుల్ ఎనర్జీ? గణనీయంగా పెట్టుబడులు..

గణనీయమైన పెట్టుబడులకు అవకాశాలు ఉన్న రంగాల్లో ఒకటి రెన్యువబుల్ఎనర్జీని నేను గట్టిగా చెప్పదలుచుకున్నాను. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి, పంప్డ్ స్టో?టరేజీ మరియు గ్రీన్ హైడ్రోజన్ మరియు గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సంబంధించి వస్తున్న పెట్టుబడులు పునరుత్పాదక శక్తికి సంబంధించిన క్లిష్టతలను పూర్తిగా తగ్గిస్తాయి. శిలాజ ఇంధన ఆధారిత ఉత్పత్తికి విశ్వసనీయ ప్రత్యామ్నాయాన్ని చూపిస్తాయి. కర్బన రహిత లక్ష్యంగా, గ్రీన్ఎనర్జీ దిశగా అడుగులేస్తున్న భారత్‌కు తన లక్ష్యసాధనలో చక్కటి సహకారాన్ని అందిస్తాయి.

మీ నమ్మకానికి ధన్యవాదాలు?

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంమీద, రాష్ట్ర ప్రభుత్వంమీద మీ నమ్మకాన్ని, విశ్వాసాన్ని ఉంచినందుకు ధన్యవాదాలు. ఎంఓయూలు కుదుర్చుకున్న వారంతా వీలైనంత త్వరగా తమ పెట్టబడులతో రాష్ట్రంలో కార్యకలాపాలు ప్రారంభించాలని కోరుతున్నాను. దీనికోసం అన్నిరకాలుగా రాష్ట్ర ప్రభుత్వం తోడుగా ఉంటుంది. మీ వ్యాపారాలు ప్రారంభించడానికి, పరిశ్రమలు పెట్టేందుకు వేగవంతంగా, ఎలాంటి అడ్డంకులు లేకుండా సదుపాయాలను కల్పిస్తుంది.వీటిని సాకారం చేసేందుకు ఒక మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తున్నాం. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ముఖ్యమంత్రి కార్యాల అధికారులు, పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ ఇందులో సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ప్రతి వారం సమావేశమై ఈ సదస్సులో కుదిరిన ఒప్పందాలు అమలు దిశగా కృషి చేస్తుంది. మీ రోజువారీ కార్యకలాపాల్లో ఎలాంటి ఇబ్బందులు వచ్చిన వాటిని ఈ కమిటీ పరిష్కరిస్తూ.. ఈ పెట్టుబడులు ఫలప్రదమయ్యేలా ఆటంకాలు లేకుండా చూస్తుంది.

సదస్సు వేదికగా రూ.3841 కోట్ల విలువైన 14 యూనిట్లు ప్రారంభం?

ఈ సదస్సు వేదికగా ఇవాళ రూ.3841 కోట్ల విలువైన 14 పారిశ్రామిక యూనిట్లను ప్రారంభిస్తున్నాం. దీనివల్ల 9,108 మందికి ఉద్యోగాలు వస్తున్నాయి. కింబర్లే క్లార్క్, బ్లూస్టార్, క్లైమాటెక్, లారస్ ల్యాబ్, హేవెల్స్ఇండియా, శారదా మెటల్స్ మరియు అల్లాయిస్ తదితర కంపెనీలు ఈపెట్టుబడులను పెట్టాయి.

# దేశాభివృద్ధి ప్రక్రియలో మౌలిక సదుపాయాలే కీలకం



**వీటి అభివృద్ధికి అధికా ప్రాధాన్యం ఇస్తున్నాం**


**రాబోయే కాలంలో రూ. 110 లక్షల కోట్లు పెట్టుబడుల లక్ష్యం**

**రవాణా రహదారులు, వాణిజ్య పరిశ్రమల వెబినార్‌లో**

**ప్రధాని నరేంద్రమోడీ**

న్యూఢిల్లీ,మార్చి4 : దేశాభివృద్ధి ప్రక్రియలో మౌలిక సదుపాయాల అభివృద్ధి ముఖ్యమైన పాత్ర వహిస్తుందని ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. రోడ్డు, రవాణా రహదారుల మంత్రిత్వశాఖ, వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ కలిసి నిర్వహించిన వెబినార్‌లో ప్రధాని నరేంద్రమోడీ శనివారం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఈ ఏడాది బడ్జెట్ మౌలిక సదుపాయాల రంగానికి కొత్త వృద్ధి శక్తినిస్తుంది. దేశాభివృద్ధి ప్రక్రియలో మౌలిక సదుపాయాల అభివృద్ధి ఎల్లప్పుడూ మూలస్తంభంగా వుంటుంది. నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పైప్‌లైన్ కింద రాబోయే కాలంలో రూ. 110 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి వాటాదారునికి కొత్త బాధ్యతలు, కొత్త అవకాశాలు, సాహసోపేతమైన నిర్ణయాలకు ఇది సరైన సమయం అని ప్రధాని అన్నారు. ఈ వెబినార్‌లో ప్రధాని మోడీ ప్రతిపక్షాలను దుయ్యబట్టారు. 'మునుపటి ప్రభుత్వాలు దేశంలోని మౌలిక సదుపాయాలపై పెట్టుబడులు పెట్టడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. అదే ఈ ప్రభుత్వం పేదరికం, ఆధిపత్యం ఆలోచనను తొలగించేందుకు మౌలిక సదుపాయాలపై దృష్టి సారిస్తోంది. 2014తో పోలిస్తే నేడు జాతీయ రహదారుల సగటు వార్షిక నిర్మాణం రెట్టింపు అయింది. 2014కి ముందు ప్రతి సంవత్సరం 600 రూట్ కిలోమీటర్ల రైలు మార్గం విద్యుదీకరించబడేది. నేడు అది దాదాపు 4,000 కిలోమీటర్లకు పెరిగింది. విమానాశ్రయాల సంఖ్య 2014కి ముందు 74 ఉంటే.. ఇప్పుడు దాదాపు 150 వరకు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన గతిశక్తి నేషనల్ మాస్టర్ ఎ÷-లాన్‌ను హైలెట్ చేశారు. గతిశక్తి జాతీయ మాస్టర్ ఆర్థిక, మౌలిక సదుపాయాల ప్రణాళిక, అభివృద్ధిని ఏకీకృతం చేయడానికి ఒక గొప్ప సాధనం అన్నారు. దేశంలో సామాజిక మౌలిక సదుపాయాలు ఎంత పటిష్టంగా ఉంటే.. ప్రతిభావంతులైన, నైపుణ్యం ఉన్న యువతకు అంతగా ఉద్యోగాలు లభిస్తాయన్నారు. మౌలిక సదుపాయాలు ఎంత బలంగా ఉంటే.. యువత పని చేయడానికి అంతగా ముందుకు వస్తారు. అందుకే స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ ఫైనాన్స్ స్కిల్స్‌పై దృష్టి పెట్టడం చాలా ముఖ్యం అని మోడీ అన్నారు.

# పొలిటికల్ రౌడీయిజాన్ని భూస్థాపితం చేస్తాం : చంద్రబాబు



అమరావతి: సీఎం జగన్ అరాచకాల నుంచి వైకాపా నేతల్ని కూడా తావే కాపాడాల్సిన పరిస్థితి వచ్చిందని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు.ఎంపీ రఘురామ రాజు సుబ్బారావు గుప్తాలే ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. ప్రభుత్వ విధానాలను ఎవరు ప్రశ్నించినా అక్రమకేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. అక్రమకేసులు బనాయించే పోలీసులను ఉపేక్షించేది లేదని, చేసిన తప్పులకు వారు శిక్ష అనుభవించాల్సిందేనన్నారు. రాష్ట్రంలో రావణ కాష్టం తరహా పరిస్థితులు నెలకొంటే.. తెదేపా లీగల్ సెల్ అందుకు దీటుగా పని చేస్తోందని పేర్కొన్నారు.

వైకాపా అరాచకాల దెబ్బకు సామాన్య ప్రజలు బతికే పరిస్థితి లేదన్న చంద్రబాబు.. ప్రజలు బలవన్మరణాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో దాడులు చేసే హక్కుందన్నట్లు డీజీపీ స్థాయి అధికారులే మాట్లాడే దుస్థితి రాష్ట్రంలో నెలకొందని చంద్రబాబు ధ్వజమెత్తారు. విజయవాడ ఎన్టీఆర్ భవన్ సమీపంలోని సీకే కన్వెన్షన్ హాల్‌లో చంద్రబాబు అధ్యక్షతన తెదేపా లీగల్ సెల్ రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు. నాలుగేళ్లలో తెలుగుదేశం శ్రేణులపై పోలీసులు బనాయించిన అక్రమ కేసులపై చర్చించారు. నారాలోకేశ్ యువగళం పాదయాత్రకు ప్రభుత్వం కలిగిస్తున్న అడ్డంకులపై సమావేశంలో చర్చ జరిగింది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా న్యాయవిభాగం అనుసరించాల్సిన విధానాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. వైకాపా నేతలు విశాఖలో రూ.40 వేల కోట్ల అక్రమాలకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. మెడపై కత్తిపెట్టి ఆస్తులు లాక్కుంటుంటే పెట్టుబడులెలా వస్తాయని ప్రశ్నించారు. చట్టాన్ని ఉల్లంఘించే అధికారులు, పోలీసులను వదలబోమని హెచ్చరించారు. పొలిటికల్ రౌడీయిజాన్ని భూస్థాపితం చేస్తామని అన్నారు.విశాఖ నుంచే పాలన సాగిస్తానంటూ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలను కోర్టు ధిక్కరణగా పరిగణించవచ్చన్న న్యాయవాదులు.. కోర్టులో కేసు వేయాలని చంద్రబాబును కోరారు. సుప్రీం కోర్టులో ఉ న్న రాజధాని అంశంపై మాట్లాడటం తప్పేనని చెప్పిన చంద్రబాబు.. ఈ అంశంపై అత్యున్నత న్యాయస్థానంలో త్వరలో సుప్రీం కోర్టులో విచారణ జరిగే అవకాశముందని చెప్పారు. జగన్‌పై కోర్టు ధిక్కరణ కేసు వేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామని చెప్పారు.

## ఏపీలో కొత్తగా 6 లక్షల ఉద్యోగాలు: అమర్నాథ్

విశాఖపట్నం: విశాఖ వేదికగా రెండు రోజులపాటు జరిగిన ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు (గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్)లో 352 ఒప్పందాలు చేసుకున్నట్లు ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు.సదస్సు ముగిసిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రానికి రూ.13.6 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. తొలుత రూ.5 లక్షల కోట్లు వస్తాయని భావిస్తే అంతకుమించి.. రూ.13.6 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు.''



పరిశ్రమల వల్ల 6 లక్షల మందికి ఉద్యో గాలు వస్తాయి. సదస్సు వల్ల ఏపీ సహజ వనరులు ప్రపంచానికి తెలిశాయి. సదస్సులో వంద దేశాల ప్రతినిధులు, ఏడు దేశాల రాయబారులు పాల్గొన్నారు" అని అమర్నాథ్ చెప్పారు. పర్యావరణానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండానే పరిశ్రమలను స్థాపిస్తామని ఆయన అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే ధ్యేయంగా విశాఖలో ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సును ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలు, వనరులు, పరిస్థితులను దేశ విదేశాల నుంచి వచ్చిన పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం వివరించింది. సదస్సును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ సీఎం జగన్ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన పారిశ్రామిక వేత్తలకు జగన్ అభినందనలు తెలిపారు.

## విశాఖ రాజధాని.. కిషన్ రెడ్డి నోట ఆ మాట..

విశాఖపట్నం: విశాఖ వేదికగా ప్రతిష్టాత్మక గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్-2023 కార్యక్రమాలు రెండో రోజు అట్టహాస?ంగా కొనసాగుతున్నాయి.గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఇక సమ్మిట్ కోసం విశాఖకు విచ్చేసిన కిషన్ రెడ్డి రాజధాని విషయంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.విశాఖ రాజధాని అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.




అభివృద్ధి చెందిన విశాఖలో.. జిల్లా కేంద్రంలో బీజేపీ ఎమ్మెల్సీగా మాధవ్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. అయితే, పార్టీ కోసం కిషన్ రెడ్డి పైవ్యాఖ్యలు చేసినప్పటికీ.. రాజధానిగా విశాఖను ధృవీకరిస్తూ చేసిన కామెంట్స్ ప్రముఖంగా నిలిచాయి.ఇక సదస్సు సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. జీఐఎస్‌లో పాల్గొనడం సంతోషకరంగా ఉంది. నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఏపీ సొంతం. ప్రతిభగల యువత ఏపీలో ఉన్నారు. ప్రపంచ ఆర్థికప్రగతిలో ఇండియా కీలకమని ఐఎంఎఫ్ ప్రకటించింది. దేశంలో అంతర్జాతీయ రహదారులు నిర్మిస్తున్నాం. పలు కీలక రంగాల్లో కనెక్టివిటీ బాగా పెరిగింది. నూతన భారత్ నిర్మాణం వేగంగా జరుగుతోంది. 2025 నాటికి ఇండియాలో 250 యూనికార్న్ సంస్థలు ఉంటాయి.రాష్ట్రానికి కేంద్రం సంపూర్ణ సహకారం అందిస్తోంది. ఏపీకి పారిశ్రామిక అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. సమాఖ్య స్ఫూర్తితో ఏపీకి అన్ని విధాలా సహకారం అందిస్తాం. ఏపీలో మూడు పారిశ్రామిక కారిడార్లు ఉన్నాయి. రికార్డు స్థాయిలో? ఏపీలో ఎంవోయూలు జరిగాయి. ఏపీలో పెట్టుబడులు పెడుతున్న పారిశ్రామికవేత్తలకు అభినందనలు. ఏపీ ప్రగతికి చిత్తశుద్ధితో కృషిచేస్తోన్న సీఎం జగన్‌కు అభినందనలు అంటూ ప్రశంసలు కురిపించారు.

# సంపాదకీయం

ఆదివారం 05-03-2023

## కామ్రేడ్లకు కష్టకాలం

ఏదైనా అంతే... ఒకసారి చేజారి పోయిందంటే ఇక దక్కించుకోవడం కష్టమే. ఎంతో ప్రయాసపడితే కాని గెలుపు పిలుపు వినిపించదు. పాపం.. దేశంలో వామపక్షాలదీ అదే పరిస్థితి. పశ్చిమ బెంగాలన్ ను దశాబ్దకాలం పాటు ఏలింది. ఆ తర్వాత దానికి అక్కడ నిలువ నీడ కూడా దొరకలేదు. ఇప్పుడు పశ్చిమ బెంగాల్ లో కనీస స్థానాల కోసం పాకులాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మూడు ఎన్నికల నుంచి పోరాడుతున్నా ఫలితం లేదు. వామపక్షాలు పూర్తిగా సిద్ధాంతపరమైన పాలన చేస్తాయి. అవినీతి తక్కువ. అదే సమయంలో అభివృద్ధి విషయంలో కూడా అంతే అని చెప్పుకోవాల్సి ఉంటుంది. ఒకసారి చేజార్చుకున్న వెస్ట్ బెంగాల్ ను ఇక తమ చేతుల్లోకి తీసుకోలేక కామ్రేడ్లు అష్టకష్టాలు పడుతున్నారు. మొన్నటి వరకూ త్రిపుర, కేరళ వంటి రాష్ట్రాల్లోనైనా దానికి బేస్ ఉందని అందరూ అనుకున్నారు. కేరళలో ఇప్పుడు వామపక్ష పార్టీయే అధికారంలో ఉన్నప్పటికీ అది ఓటు బ్యాంకును చేజార్చుకుంటే మళ్లీ దక్కించుకోవడం కష్టమేనన్నది ఇతర రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు రుజువు చేస్తున్నాయి. త్రిపుర సంగతే తీసుకుందాం. త్రిపురలో కొన్ని దశాబ్దాలు వామపక్ష పార్టీ రాజ్యమేలింది. వారికి కంచుకోటగా త్రిపుర రాష్ట్రం నిలిచింది. మాణిక్ సర్కార్ వంటి నిజాయితీ కలిగిన ముఖ్యమంత్రులు పనిచేశారు. రెండు దశాబ్దాలకు పైగా త్రిపురను ఏకచత్రాధిపత్యంగా పాలించిన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా-మార్క్సిస్ట్ (సీపీఎం) గత కొంత కాలంగా ప్రజాధారణ బాగా కోల్పోయింది. 2018లో అధికారం కోల్పోయిన సీపీఎం.. ఆ ఎన్నికల్లో 16 సీట్లే గెలిచినప్పటికీ 42.22 శాతం ఓట్లు సాధించింది. అయితే ఈసారి ఎన్నికల్లో సీట్లతో పాటు ఓట్లు కూడా కోల్పోయింది. తాజాగా విడుదలవుతున్న ఫలితాల్లో లెఫ్ట్ పార్టీకి దక్కిన ఓట్లు కేవలం 24.5 శాతమే. ఇక ఈ ఎన్నికల్లో సింగిల్ డిజిట్?ను అతి కష్టం మీద ఆ పార్టీ దాటింది. కాంగ్రెస్?తో పొత్తుతో పోటీ చేసినప్పటికీ 11 స్థానాలకు మించి ప్రభావం చూపించలేకపోయింది. అయినా ఏం లాభం.. 2018లో ఓటమిపాలయిన తర్వాత తిరిగి అక్కడ కోలుకోలేని పరిస్థితి ఏర్పడింది. 1978 నుంచి త్రిపురలో 1988 వరకూ వామపక్ష కూటమి పరిపాలించింది. ఆ తర్వాత మధ్యలో కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించింది. అనంతరం 1993 నుంచి 2018 వరకూ తిరిగి ఎర్రజెండాల నీడలో త్రిపుర ఉంది. మాణిక్ సర్కార్ నాలుగు దఫాలు ముఖ్యమంత్రిగా పనిచేశారు. మంచి పేరు. అప్పట్లో దేశంలో ఉన్న ముఖ్యమంత్రులలో కెల్లా అత్యంత తక్కువ ఆస్తి ఉన్న నాయకుడు. జ్యోతిబసు తర్వాత అత్యంత ఎక్కువ కాలం పనిచేసిన కమ్యునిస్టు ముఖ్యమంత్రి ఆయన. జీతం, అలవెన్సులు కూడా పార్టీకి విరాళంగా ఇచ్చేవారు. సాదాసీదా జీవితం. అలాంటి మాణిక్ సర్కార్ ప్రభుత్వాన్ని 2018 ఎన్నికల్లో త్రిపుర ప్రజలు కాదనుకున్నారు. ఇక అప్పటి నుంచి కామ్రేడ్లకు కష్టాలు మొదలయ్యాయి. త్రిపుర ఎన్నికల్లో ఈసారైనా ఖచ్చితంగా గెలుస్తామని ఎంతో నమ్మకం పెట్టుకున్నారు. అధికార పార్టీపై వ్యతిరేకత తమను గద్దెనెక్కిస్తుందని నమ్మారు. కానీ ఏం లాభం కామ్రేడ్లు ఈసారి ఎన్నికల్లో 14 స్థానాలకే పరిమితమయ్యారు. అక్కడ తిప్రా మోధీ పార్టీకి 13 స్థానాలు దక్కాయి. బీజేపీకి పూర్తి స్థాయి మెజారిటీ లభించింది. దీంతో కొద్దో గొప్పో ఆశ ఉన్న చిన్న రాష్ట్రం త్రిపురను కూడా కామ్రేడ్లు చేజార్చుకున్నట్లే కనపడుతుంది. కొత్త డిమాండ్లు, కొత్త తరహా పాలనవైపు ప్రజలు మళుతున్నారు. ఇప్పటికే కామ్రేడ్లు కూడా కాలానికి అనుగుణంగా మారకపోతే ఇక కాలంచెల్లినట్లే.

## ధర్మాసనానికి అమరావతి పిటీషన్

విజయవాడ, మార్చి 4, ఏపీ రాజధాని అంశంపై హైకోర్టు ఇచ్చిన తీర్పు విషయంలో త్వరగా విచారణ జరిపాలని ఏపీ ప్రభుత్వం పదే పదే సుప్రంకోర్టు వద్ద ప్రస్తావిస్తోంది. అయితే సుప్రీంకోర్టు మాత్రం తొందరపడటం లేదు. సీజేఐ బెంచ్ ముందు ప్రస్తావించాలని తాజాగా ఏపీ ప్రభుత్వ లాయర్లు నిర్ణయించారు. సోమవారం ప్రస్తావించవచ్చు. అయితే ఈ కేసులో రాజ్యాంగపరమైన అంశాలు ఇమిడి ఉన్నాయని జస్టిస్ కేఎం జోసెఫ్ వ్యాఖ్యానించడంతో ఈ విషయం రాజ్యాంగ ధర్మాసనం వద్దకు వెళ్తుందా అన్న చర్చ న్యాయవర్గాల్లో జరుగుతోంది. అమరావతి ఉద్యమంలో ఉన్న కొంత మంది రాజ్యాంగ ధర్మాసనానికి ఇవ్వాలని పిటిషన్ వేసే ఆలోచనలో ఉన్నట్లుగా ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ రాజధానుల వివాదం కేసుపై విచారణ రాజ్యాంగ ధర్మాసనం చేపట్టాలని అమరావతి జేఏసీ సుప్రీంకోర్టును కోరాలని నిర్ణయించుకుంది. వారం రోజుల్లో సుప్రీంకోర్టులో తాము స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేస్తామని జేఏసీ చైర్మన్ జీవీఆర్ శాస్త్రి ప్రకటించారు. ఐదుగురు లేదా ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం రాజధాని కేసుపై విచారణ జరపాల్సిన అవసరం ఉందని అమరావతి జేఏసీ అభిప్రాయం వ్యక్తం చేస్తోంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి కేఎం జోసెఫ్ ఈ కేసు రాజ్యాంగపరమైన అంశాలతో ముడిపడి ఉందన్నారని శాస్త్రి గుర్తు చేశారు. రాజ్యాంగానికి సంబంధించిన అంశాలు ఉన్నపుడు రాజ్యాంగ ధర్మాసనం విచారణ చేపట్టాల్సి ఉంటుందని అంటున్నారు. రాజధాని విషయంలో నిర్ణయాధికారం ఎవరికి ఉందన్నదే ఇక్కడ మౌలికంగా తలెత్తిన ప్రశ్న అని, కేంద్రం ఇచ్చిన అఫిడవిట్, పార్లమెంట్ లో ఇచ్చిన సమాధానాలను బట్టి చూస్తే రాజ్యాంగ ధర్మాసనం అవసరమని స్పష్టంగా అర్థమవుతోందని అంటున్నారు న్యాయ నిపుణులు. సుప్రీంకోర్టులో సున్నితమైన అంశాలతోపాటు ప్రధాన అంశాలపై రాజ్యాంగ ధర్మాసనాల ఏర్పాటుకు అధికారికంగా ఎటువంటి మార్గదర్శకాలు, విధానాలు లేవు. బెంచ్‌ల ఏర్పాటు రెండు రకాలు. ఇద్దరు న్యాయమూర్తులతో ఒక బెంచ్ ఏర్పాటవుతుంది. చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు, అవసరమైనప్పుడు మాత్రమే విస్తృత బెంచ్ ల ఏర్పాటు జరుగుతుంది. చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా (సీజేఐ) ప్రత్యేకించి ఒక బెంచ్‌కు మాత్రమే కేటాయిస్తూ స్పష్టమైన ఆదేశాలు జారీచేసే అధికారం ఉన్నది. సుప్రీంకోర్టు అధిపతిగా చీఫ్ జస్టిస్‌కు బెంచ్‌ల ఏర్పాటు, కేసుల కేటాయింపుపై విచక్షణాధికారాలు ఉంటాయి. ఇందులో రాజ్యాంగపరమైన అంశాలు ఉన్నాయని సీజేఐ భావిస్తే రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేయవచ్చు. అమరావతి కేసు క్లిష్టమైనదే. న్యాయవ్యవస్థ అత్యంత అరుదుగా ప్రకటించే రిట్ ఆఫ్ మాండమస్‌ను తీర్పులో హైకోర్టు ప్రకటించింది. అయితే మూడు రాజధానులపై తమకు చట్టం చేసుకునే అధికారం ఉందని.. అది న్యాయవ్యవస్థ కాదనొలేని ప్రభుత్వం వాదిస్తోంది. ఆ తర్వాత కూడా ప్రభుత్వం చట్టాలు చేసుకుంటోంది. ఒక్క మూడు రాజధానుల అంశంపైనే రిట్ ఆఫ్ మాండమస్ ఇచ్చింది హైకోర్టు. అది కూడా రాజ్యాంగ విరుద్ధమేనని ప్రభుత్వంవాదన. తమ అధికారాల్లో కోర్టు జోక్యం చేసుకుంటోందని అంటున్నారు. ఇప్పుడు ఈ అంశం క్లిష్టంగా మారుతోంది. సుప్రీంకోకర్టు తీర్పుతో ఓ క్లారిటీ రావాల్సి ఉంది. రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరిపితే శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉంది.

## బెజవాడలో బ్లేడ్ బ్యాచ్

విజయవాడ, మార్చి 4, విజయవాడలో గంజాయి మత్తులో బ్లేడ్ బ్యాచ్ మరోసారి రెచ్చిపోయారు. కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో బ్లేడ్ బ్యాచ్ లోని రెండు గ్రూపుల మధ్య గ్యాంగ్ వార్ సాగింది. గంజాయి మత్తులో నడిరోడ్డుపై పరస్పరం దాడులకు తెగబడడంతో జనం భయంతో హడలిపోయారు. ఈ దాడిలో అఖిల్ శ్రీను అనే యువకుడు గాయపడ్డాడు. పోలీసులు గంజాయి బ్యాచ్ ఆగడాలు అరికట్టాలని స్థానికులు కోరుతూ గురువారం రాత్రి గని అనే బ్లేడ్ బ్యాచ్ సభ్యుడికి, ఆంజనేయ వాగు సమీపంలో ఉండే సాంబా అనే యువకుడికి మధ్య గొడవ తలెత్తింది. మద్యం మత్తులో ఉండి వీరంగం వేస్తున్న గని బ్యాచ్ సభ్యుడిని పట్టుకొని హరి బ్యాచ్ పోలీసులకు అప్పగించింది. పోలీసులకు అప్పగించారనే కక్షతో హరి బ్యాచ్ పై గని బ్యాచ్ దాడికి పాల్పడింది. ఆంజనేయ వాగు సెంటర్ కొండ ప్రాంతంలో గని బ్యాచ్ సభ్యుడైన అఖిల్, మరో ఆరుగురు యువకులతో కలిసి శుక్రవారం అక్కడికి చేరుకుని బ్లేడ్లతో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో అఖిల్, శ్రీను అనే ఇద్దరు యువకులకు తీవ్రగాయలయ్యాయి. ప్రశాంతంగా ఉండే ప్రాంతంలో ఒక్కసారిగా గ్యాంగ్ వార్ జరగడంతో స్థానికులు భయాందోళన చెందారు. మేడ్చల్ జిల్లా జీడిమెట్ల పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో దూలపల్లిలోని హనుమాన్ టెంపుల్ వద్ద ఇటీవల గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ హత్యను కేసును పోలీసులు ఛేదించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అయితే ప్రేమ పేరుతో తన చెల్లిని తీసుకెళ్లిపోయాడని కోపం పెంచుకున్న ఓ అన్న తన స్నేహితులతో కలసి యువకుడిని దారుణంగా హత్య చేశాడు. అమీర్ పేట్ ఎల్లారెడ్డి గూడకు చెందిన హరీష్(28) కుటుంబం ఆరు నెలల క్రితం సూరారం కాలనీకి మకాం మార్చారు. ఓల్డ్ సిటీ కూల్సుంపురకు చెందిన మెత్తర్ అనే యువతిని పది రోజుల క్రితం ప్రేమ పేరుతో ఇంట్లోంచి తీసుకువచ్చిన హరీశ్ దూలపల్లిలో మకాం పెట్టాడు. ఈ విషయం తెలుసుకున్న యువతి అన్న దీందయాల్ తన స్నేహితులతో కలిసి వచ్చి దూలపల్లిలో రెక్కి నిర్వహించాడు. బుధవారం హరీష్ ఉండే దూలపల్లి ప్రాంతంలో కాపు కాశాడు. ముందు యువతిని తన ఇంటికి పంపించేశారు. ఆ తరువాత యువతి అన్న అతని స్నేహితులతో కలిసి హరీష్ పై కత్తులతో దాడి చేశారు. ఛాతి, ముఖంపై దాడి చేసి చంపి పరారయ్యారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పేట్ బషీరాబాద్ పోలీసులు దర్యాప్తు చేసి హత్యలో పాల్గొన్న 5 మందిని అదుపులోకి తీసుకున్నారు.

## తిరుమల అన్నప్రసాదంపై ఆరోపణలు



తిరుమల, మార్చి 4, తిరుమల వెంగమాంబ నిత్య అన్న ప్రసాదంపై వచ్చిన ఆరోపణలను టీటీడీ ఖండించింది. అన్నప్రసాదంపై తెలుగుదేశం పార్టీ చేసిన వ్యాఖ్యలను టీటీడీ తప్పుబట్టింది. అన్నప్రసాదం బాగోలేదంటూ ట్విట్టర్ లో తెలుగుదేశం పార్టీ ఓ వీడియో పోస్టు చేసింది. టీటీడీపై దుష్ప్రచారం చేయడం తగదని టీటీడీ హెచ్చరించింది. ఈ ఆరోపణల నేపథ్యంలో టీటీడీ అధికారులు భక్తుల వద్దకు నేరుగా వెళ్లి అభిప్రాయాలు సేకరించారు. ఈ వీడియో భక్తులు అన్నప్రమాదం బాగుందని, అన్నం బాగా ఉడికిందని చెప్పారు. అన్నప్రసాదంపై దుష్ప్రచారం చేసి భక్తుల మనోభావాలు దెబ్బ తీసేలా చేయడం తగదని టీటీడీ తెలిపింది. స్వామి వారి ఖ్యాతిని, ప్రతిష్టను దిగజార్చే విధంగా వ్యాఖ్యలు మానుకోవాలని సూచించింది. తిరుమల వెంకన్నని, ప్రజలకు దూరం చేసే కుట్రలో భాగంగా, భక్తులు ఎంతో పవిత్రంగా భావించే శ్రీవారి నిత్యాన్నదానంలో కూడా నాసిరకం భోజనం పెడుతున్నారని తెలుగుదేశం ఓ వీడియో పోస్టు చేసింది. ఎవరితో అయినా పెట్టుకోండి, తిరుమల వెంకన్నతో మాత్రం పెట్టుకోకండి, భక్తులకు నాణ్యమైన భోజనం పెట్టండని తెలిపింది. టీడీపీ పోస్టు చేసిన వీడియో ఓ వ్యక్తి తిరుమల వెంగమాంబ నిత్య అన్నప్రసాదంలో అన్న సరిగాలేదని తెలిపాడు. రేషన్ బియ్యం వండుతున్నారని, వాటినే మంత్రులు, టీటీడీ ఈవో, ఛైర్మన్ తినాలన్నారు. భక్తులకు నాసిరకం భోజనం పెడుతున్నారని ఆరోపణలు చేశారు. తిరుమలలో మార్చి 1 నుంచి ప్రయోగాత్మకంగా ఫేస్ రికగ్నేషన్ టెక్నాలజీ ప్రవేశపెట్టినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రకటించింది. గదుల కేటాయింపు, కాషన్ డిపాజిట్ తిరిగి చెల్లించే కౌంటర్ల వద్ద ఈ బయోమెట్రిక్ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది టీటీడీ. ఫొటో ఆధారిత బయోమెట్రిక్ అమలుతో దళారులకు అడ్డుకట్ట వేయనుంది. గదుల కేటాయింపు సమయంలో ఫొటో క్యాప్చర్ తీసుకుంటున్నారు. గదులు ఖాళీ చేసే సమయంలో క్యాప్చర్ అయినా ఫొటో మ్యాచ్ అయితేనే కాషన్ డిపాజిట్ అకౌంట్ లో జమ చేస్తారు. రూమ్ రొటేషన్ విధానం ఆగిపోవడంతో త్వరిత గతిన సామాన్య భక్తులకి గదులు త్వరగా అందించగలుతోంది. గతంలో దళారుల చేతివాటంతో గదుల రొటేషన్ విధానం సాగుతూ వచ్చిన.... ఇప్పుడు ఫొటో ఆధారిత బయోమెట్రిక్ ద్వారా దళారులు గదులు పొందే అవకామే లేదు. ఉచిత లడ్డు జారీ విధానంలో సైతం ఫొటో ఆధారిత బయోమెట్రిక్ ప్రవేశపెట్టామని, లడ్డు మిస్ కాకుండా ఉండేందుకు ఈ విధానం పనిచేయనుంది అధికారులు తెలిపారు.

## నిలిచిన ధాన్యం కొనుగోళ్లు

శ్రీకాకుళం, మార్చి 4, ధాన్యం అమ్ముదామని రైతు భరోసా కేంద్రాలకు (ఆర్‌బికెలకు) వెళ్తున్న రైతులకే నిరాశే ఎదురవుతోంది. లక్ష్యం పూర్తయిందని, పైనుంచి ఆదేశాల వచ్చే వరకు ఏమీ చేయలేమని అధికారులు చెప్తుండడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. సాధారణంగా ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ మార్చి 31 వరకు సాగుతుంది. ఆ కాలంలో శ్రీకాకుళం, ఉమ్మడి గుంటూరు వంటి జిల్లాల్లో మినుము, పెసర పంటలు వేస్తుంటారు. ఖరీఫ్‌లో పండించిన వరిని వెంటనే నూర్చకుండా పొలాల్లోనే కుప్పలుగా ఉంచారు. ప్రస్తుతం అపరాల కోతలు పూర్తి కావడంతో రైతులు ధాన్యం నూర్పులు చేస్తున్నారు. ఈ సమయంలోనే ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ముగించడంతో పలు జిల్లాల్లో లక్షలాది మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల వద్దే ఉండిపోయింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది ఖరీఫ్‌లో సుమారు 77 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఇందులో రూ.37 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకుంది. ఇంతవరకూ సుమారు 33 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసింది. అంచనాకు మించి కొన్ని జిల్లాల్లో దిగుబడులు వచ్చాయి. ఫిబ్రవరి 15వ తేదీతో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ముగిస్తామని పౌర సరఫరాల శాఖ కమిషనర్ అరుణ్‌కుమార్ శ్రీకాకుళం జిల్లా పర్యటన సందర్భంగా ప్రకటించారు. అప్పటికే రైతుల వద్ద పెద్ద ఎత్తున ధాన్యం నిల్వలు ఉండిపోవడంతో ఆ తర్వాత కొద్దికొద్దిగా కొనుగోలు చేశారు. సోమవారం నుంచి కొనుగోళ్లు నిల్చిపోయాయి. దీంతో, అపరాలు సాగు చేస్తున్న ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ధాన్యం నిల్వలు ఉండిపోయాయి. ధాన్యం కొనుగోలు లక్ష్యం పెంచాలని జిల్లాల నుంచి అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపారు. దీన్ని పరిగణలోకి తీసుకోకపోగా లక్ష్యం పూర్తి కాకముందే కొనుగోలు నిలుపుదల చేసింది. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజా కొనుగోలు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పిన మాటలకు, ఆచరణకు పొంతన లేకుండా పోయింది. దీంతో, రైతులు మిల్లర్లకు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవాల్సి వస్తోంది. కృష్ణా జిల్లా మొవ్వ మండలం వేములమడ గ్రామానికి చెందిన వి. వెంకటేశ్వరరావు ఎంటియు 1318 వరి వంగడాన్ని ఆరు ఎకరాల్లో సాగు చేశారు. 18 రోజుల క్రితం వరి నూర్పిడి చేశారు. ఈ ధాన్యాన్ని కొనేందుకు అధికారులు ముందుకురాలేదు. దీంతో, మిల్లరుకు అమ్ముకోవాల్సి వచ్చింది. 'ఎ' గ్రేడ్‌కు 75 కిలోల బస్తాను రూ.1545కు చెల్లించాలి. మిల్లరు బస్తా ఒక్కంటికీ రూ.1250 చొప్పున 210 బస్తాలు కొనుగోలు చేశారు. బస్తా ఒక్కంటికీ రూ.295 చొప్పున రూ.61,950 వెంకటేశ్వరరావు నష్టపోయారు. లక్ష్యం పూర్తవడంతో మరో 1.68 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుకు అనుమతి ఇవ్వాలని కృష్ణా జిల్లా అధికారులు నివేదించినా ప్రభుత్వం నుంచి స్పందన లేదు. దీంతో, ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్‌కు మించి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆన్‌లైన్ చేయవద్దంటూ మిల్లర్లకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అదనంగా ధాన్యం కొనుగోలు చేస్తే రైతులకు మిల్లర్లే డబ్బులు చెల్లించాలని ఈ ఆదేశాల్లో పేర్కొన్నారుమూడు ఎకరాలు కౌలుకు తీసుకుని వరి సాగు చేశాను. మినుము పంట ఉండడంతో కోత మిషన్ వచ్చే దారిలేక ఇప్పుడు నూర్పులు చేశాను. 75 బస్తాలు ధాన్యం వచ్చింది. కొనుగోలు చేయాలని ఆర్‌బికె సిబ్బందిని అడిగాను.

## తేలనున్న పోలవరం భవితవ్యం

ఏలూరు, మార్చి 4,పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన అంశాలపై చర్చించేందుకు డ్యామ్ డిజైన్ రివ్యూ ప్యానెల్ కమిటీ మార్చి 5న కీలక సమావేశాన్ని నిర్వహిస్తోంది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై అధ్యయనం చేసి డిజైన్లను ఖరారు చేయడంతో పాటు, ప్రాజెక్టు నిర్మాణంలో ఎదురవుతున్న అడ్డంకులను అధిగమించి సాంకేతిక అంశాలపై ఎలా ముందుకు సాగాలనే విషయాలపై చర్చించనున్నారు. డ్యాం డిజైన్ రివ్యూ ప్యానెల్ కమిటీ బృందం ఈ నెల 5న ప్రాజెక్టు స్థలంలో సమావేశం కానుందిపోలవరం ప్రాజెక్టు అథారిటీ సభ్యులతో పాటు, కేంద్ర జలసంఘం ప్రతినిధులు, కేంద్ర జల విద్యుత్తు పరిశోధన సంస్థ, స్ట్రక్చరల్ ఇంజినీరింగు రీసెర్చి సెంటర్- చెన్నై ప్రతినిధులతో పాటు, ఐఐటీ దిల్లీ, తిరుపతి నిపుణులు కూడా ఈ భేటీకి వస్తున్నారు. ప్రధాన డ్యాం నిర్మాణానికి ఎంతో కీలకమైన డయాఫ్రం వాల్ భవితవ్యాన్ని నిపుణులు తేల్చనున్నారు. వరదల్లో దెబ్బతిన్న డయాఫ్రం వాల్ నిర్మాణంపై ఏమి చేయాలనే దానిపై భేటీలో నిర్ణయించనున్నారు. జాతీయ హైడ్రో పవర్ కార్పొరేషన్ ప్రతినిధులు ఇప్పటికే డయాఫ్రం వాల్ సామర్థ్య పరీక్షలు పూర్తి చేశారు. జాతీయ హైడ్రో పవర్ కార్పొరేషన్ నిపుణులు రూపొందించిన నివేదికపై ఈ సమావేశాల్లో చర్చించనున్నారు. డయాఫ్రం వాల్ ప్రస్తుతం ఉన్న పరిస్థితిపై క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది. ఎన్‌హెచ్‌పిసి ఇచ్చే నివేదిక ఆధారంగా డయాఫ్రం వాల్ వరదల్లో ధ్వంసమైన భా?గాల్లో మాత్రమే నిర్మించడమా, మళ్లీ కొత్తది పూర్తిగా నిర్మించడమా అన్న అంశాలపై చర్చించనున్నారు. శనివారం పోలవరం ప్రాజెక్టు ప్రాంతాన్ని నిపుణులు సందర్శిస్తారు. ఆదివారం సమావేశమై కీలకాంశాలపై చర్చించి నిర్ణయాలు వెల్లడించనున్నారు. ఈ భేటీలో తీర్మానాల ఆధారంగా పోలవరం ప్రాజెక్టులో తదుపరి పనులు చేపట్టనున్నారు. మరోవైపు ప్రధాన డ్యాం నిర్మించాల్సిన ప్రాంతంలో భారీ వరదలతో నదీ గర్భంలో ఇసుక బాగా కోతకు గురవుతుండటంతో అక్కడ సాధారణ భూ భౌతిక పరిస్థితులు లేవని గుర్తించారు. కోతకు గురైన ప్రాంతంలో తిరిగి గట్టిదనం తీసుకురావడానికి, కోతను పూడ్చివేసేందుకు ఇప్పటికే పలు చర్యలు తీసుకున్నారు. అవి ఎంత వరకు ఫలితాన్ని ఇచ్చాయన్న దానిపై రకరకాల పరీక్షలు చేశారు. కోత పడిన ప్రాంతంలో తీసుకోవాల్సిన చర్యలపైనా తాజా భేటీలో నిర్ణయాలు తీసుకోనున్నారు. గోదావరి నదీ మార్గాన్ని స్పిల్ వే వైపు మళ్లించేందుకు అప్రోచ్ ఛానల్ తవ్వుతున్నారు. 550 మీటర్ల వెడల్పుతో ఈ పనులు కొంత వరకు పూర్తయ్యాయి. ఈ క్రమంలో స్పిల్‌వే నిర్మాణంపై సాంకేతిక అధ్యయనాలు, పరిశీలనలో తేలిన అంశాలపై భేటీలో చర్చిస్తారు.

## 6న ఇంటి దగ్గరే విచారణ

విజయవాడ, మార్చి 4,మాజీ మంత్రి నారాయణ పై నమోదయిన అమరావతి ప్రాంత మాస్టర్‌ప్లాన్, ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ కేసు విచారణలో హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. నారాయణను, ఆయన భార్య రమాదేవితో పాటు నారాయణ సంస్థల ఉద్యోగి ప్రమీలను ఇంటి దగ్గరే విచారించాలని న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్?మెంట్ కేసు లో అవకతవకలకు పాల్పడ్డారని నారాయణ, మరికొందరిపై సీఐడీ కేసులు చేసింది. ఈ కేసు విచారణకు ఈ నెల 6న నారాయణ దంపతులు సహా కంపెనీ ఉద్యోగి ప్రమీలకు సీఐడీ నోటీసులిచ్చింది. ఈ నోటీసుపపై నారాయణ హైకోర్టుకు వెళ్లారు. మహిళలను ఇంటి దగ్గరే విచారించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులున్నాయని అలాగే నారాయణను ఇంటి దగ్గరే విచారించాలని గతంలో కోర్టు ఆదేశాలు ఇచ్చిందని లాయర్లు హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వారిని ఇంటి దగ్గరే విచారించాలని హైకోర్టు ఆదేశించింది. మాజీ మంత్రి నారాయణ, అప్పటి మంత్రులు, వారి బినామీలు రాజధాని ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీల నుంచి అసైన్డ్ భూములను లాక్కొన్నారని సీఐడీ అధికారులు కేసు పెట్టారు. ల్యాండ్ పూలింగ్ పథకం కింద ఎలాంటి ప్యాకేజీ ఇవ్వకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీల నుంచి తక్కువ ధరలకు భూములు కొనుగోలు చేశారని తెలిపింది. టీడీపీ ప్రభుత్వంలో ఉన్న కొందరు మంత్రులు అధికారులపై ఒత్తిడి తెచ్చి మందడం, వెలగపూడి, రాయపూడి, ఉద్దండరాయునిపాలెం గ్రామాల్లోని అసైన్డ్ భూములకు ల్యాండ్ పూలింగ్ పథకం ద్వారా పొందేందుకు 2016లో ఎం.ఎస్.నెం.41 జీఓ జారీ చేశారని ఏపీ సీఐడీ చెబుతోంది. 'కొమ్మారెడ్డి బ్రహ్మానంద రెడ్డి, కేపీవీ అంజనీకుమార్, గుమ్మడి సురేష్, కొల్లి శివరాం, మంత్రుల కుటుంబ సభ్యులు పథకం ప్రకారం అప్పటి మంత్రుల బినామీలుగా వ్యవహరించి పేదల అసైన్డ్ భూములను కొనుగోలు చేశారు. నిషేధిత జాబితాలోని భూములపై ??రిజిస్ట్రేషన్లు, జీపీఏలు అనుమతించాలంటూ మంగళగిరి సబ్ రిజిస్ట్రార్, అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చారు. ఈ స్కాంలో పొంగూరు నారాయణ ప్రధాన లబ్ధిదారులుగా ఉన్నారు. మాజీ మంత్రి నారాయణ స్థాపించిన నారాయణ ఎడ్యుకేషన్ సొసైటీ, నారాయణ లెర్నింగ్ ప్రైవేట్ లిమిటెడ్, రామ నారాయణ ట్రస్ట్ ల నుంచి జూన్, 2014 నుండి డబ్బును రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌కి తరలించారని సీఐడీ ఆరోపిస్తోంది. పలుమార్లు నారాయణ ఇళ్లల్లో తనిఖీలు చేశారు. మాదాపూర్ లోని ఔొఖఎఖీం మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్లుగా పి.నారాయణ కుమార్తె, అల్లుడు ఉన్నారు. ఔొఖఎఖీం సంస్థ నారాయణ గ్రూప్ లోని అన్ని పాఠశాలలు, కళాశాలల నిర్వహణ, మ్యాన్ పవర్, మౌలిక సదుపాయాలు మొదలైన వాటి కోసం చెల్లింపులు చేస్తుంది. నారాయణ గ్రూప్‌లోని అన్ని పాఠశాలలు కళాశాలల అవసరాలు, ఈ లావాదేవీలపై కమిషన్‌లను పొందుతుంది. ఈ ఔొఖఎఖీం మేనేజ్‌మెంట్ సర్వీసెస్ కార్యాలయంలో సోదాలు కూడా చేశారు. నారాయణ కుమార్తెల ఇళ్లలోనూ సోదాలు చేశారు. ఆ ఆడియో క్లిప్ దొరికినట్లుగా మీడియాకు లీక్ చేశారు.

## సుధాకర్ బాబు నుగెల్పించండి

### స్థానిక ఎమ్మెల్యే ఫాల్గుణ

అరకులోయ కేంద్రీకృత ఆశ్రమ ఉన్నత పాఠశాల గురుకుల జూనియర్ కళాశాల బాలుర గురుకుల పాఠశాల (బాలుర)అరకువేలి పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులతో వైఎస్సార్సీపీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ తమ అమూల్య మైన (1) మొదటి ప్రాధన్యత ఓటుతో అత్యధిక మెజరిటీతో గెలిపించాల్సిందిగా అరకు నియోజకవర్గము శాసనసభ్యులు.చెట్టి ఫాల్గుణ ఉత్తరాంధ్ర పట్టబద్రుల వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి "సీతంరాజు సుధాకర్ బ్యాలెట్ పేపర్లో క్రమ సంఖ్య 3కి ఎదురుగా (1) ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అరకు శాసన సభ్యులు సారధ్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ప్రజా ప్రతినిదులు, కన్వీనర్లు, నాయకులు శెట్టి అప్పలు పద్మపురం సర్పంచ్ సుస్మిత శుక్ర యాసిన్ సాంబ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అమ్మకానికి షుగర్ ఫ్యాక్టరీలు

కాకినాడ, మార్చి 4, (న్యూస్ పల్స్) తుమ్మపాల (అనకాపల్లి వివి రమణ కో – ఆపరేటివ్) సుగర్ ఫ్యాక్టరీ అమ్మకానికి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. సుగర్ ఫ్యాక్టరీ ఆధునికీకరణ అంశం రైతుల్లో తొలగిపోవడంతో, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పల్లవి అందుకొని ప్రచారంలో పెట్టింది. ఎన్నికల ప్రచారంలో సహకార సుగర్ ఫ్యాక్టరీలను ఆధునికీకరిస్తామని నమ్మించిన జగన్మోహన్‌రెడ్డి... అధికారం చేతికొచ్చాక ఏటికొప్పాక, తాండవ సుగర్ ఫ్యాక్టరీల క్రషింగ్‌ను అర్ధాంతరంగా నిలిపివేసి, రైతులకు దారీతెన్నూలేకుండా చేశారు. తుమ్మపాల, ఏటికొప్పాక, తాండవ ఫ్యాక్టరీలను ఒకేసారి అమ్మకానికి పెడితే జనంలో తిరగలేమనుకొని వాటిని ఒక్కొక్కటిగా అమ్మాలని చూస్తున్నారు. అందులో భాగంగానే రూ.450 కోట్లకు పైబడి స్థిరాస్తులు కలిగిన ఫ్యాక్టరీ ఆస్తులను అంచనా వేసేందుకు ప్రత్యేకంగా లిక్విడేటర్‌ను ప్రభుత్వం నియమించింది. లిక్విడేటర్ నియామకంపై రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నా అనకాపల్లి నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాత్రం నోరువిప్పడంలేదు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యాక ఫ్యాక్టరీ అమ్మకపు ప్రక్రియ ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు తెలిసింది. టిడిపి ప్రభుత్వ కాలంలో తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీని ఆ పార్టీ నాయకుడు ఎంవివిఎస్.మూర్తికి విక్రయించాలని చేసిన ప్రయత్నాలను రైతులు అడ్డుకున్నారు. తరువాత విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావుకు కట్టబెట్టాలని చేసిన ప్రయత్నాలూ ఫలించలేదు. ఫ్యాక్టరీ అమ్మకాలను ఆనాడు వ్యతిరేకించిన వైసిపి, ఇప్పుడు తుమ్మపాల సుగర్‌ను అమ్మకానికి పెట్టనుంది. ఫ్యాక్టరీలో రైతుల షేర్లు కంటే ప్రభుత్వ షేర్లు తక్కువ కావడంతో కో – ఆపరేటివ్ సుగర్ యాక్ట్ ప్రకారం ఫ్యాక్టరీ ఆస్తుల అమ్మకానికి అవకాశంలేనప్పటికీ, ఈసారి ఎలాగైనా విక్రయించి సొమ్ముచేసుకోవాలన్న యోచనలో ప్రభుత్వమున్నట్లు తెలుస్తోంది1935లో 50 టన్నుల క్రషింగ్ సామర్థ్యంతో ఏర్పాటై, వెయ్యి టన్నుల సామర్థ్యానికి తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ విస్తరించింది. ఈ ఫ్యాక్టరీ పరిధిలో 9 మండలాలకు చెందిన 151 గ్రామాల నుంచి రైతులు చెరకు సరఫరా చేసేవారు. తమ వాటా కింద 12,769 మంది రైతులు రూ.కోటీ 36 లక్షలా 81 వేలా 300ను పెట్టారు. దీంట్లో ప్రభుత్వ షేర్ కేవలం లక్ష రూపాయలుండడంతో పథకం ప్రకారం తమ వాటాను పెంచుకొనే ప్రయత్నంలో భాగంగా, ఫ్యాక్టరీ మరమ్మతులు, రైతుల బకాయిల నిమిత్తం ఇచ్చిన రూ.19 కోట్లా 52 లక్షలా 43 వేల రుణాన్ని తన షేర్ కింద మార్చుకుంది. మరో రూ.20.45 కోట్లను అప్పు కింద కింద ప్రభుత్వం చూపుతోంది. అన్నీ సక్రమంగా ఉన్న కాలంలో క్రషింగ్ సీజన్ ముగిశాక ప్రభుత్వ మందుల కంపెనీ ఐడిపిఎల్ సహకారంతో స్థానికంగానే పారాసెట్మాల్ సహా మరో రెండు ట్యాబ్లెట్లు తయారుచేసి ప్రభుత్వ ఆస్పత్రులకు సరఫరా చేసే ఖ్యాతిని నాడు తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ గడించింది. ప్రభుత్వ సహకారం లేకపోవడంతో మందుల తయారీ ఆగింది. తరువాత డిస్టలరీ యూనిట్ మూతపడింది. తొలుత 2015-16లో అప్పటి ప్రభుత్వం చెరుకు క్రషింగ్ ఆపింది. 2018-19 సీజన్‌లో తెరచి మళ్లీ క్రషింగ్ నిలిపివేసింది. ఇపుడా ప్యాక్టరీని చెరుకు రైతుల అవసరాలకు తగినట్లు ఈ ప్రభుత్వం ఆధునీకరించకపోగా గుండగుత్తుగా అమ్మకానికి పెడుతుండడం విమర్శలకు తావిస్తోంది.

## కుటుంబ పార్టీలకు బుద్ధి చెప్పండి

విశాఖపట్టణం, మార్చి 4, ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలు రోజురోజుకూ దిగజారుతున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. కక్ష సాధింపు చర్యలతో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడుతోందని, కుటుంబ పార్టీల కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఒక్క బీజేపీతో మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. విశాఖలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏపీ ఎక్కువగా అభివృద్ధి చెందిందన్నారు. అయితే.. కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం విమర్శలు, బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. పర్యాటక అభివృద్ధికి కేంద్రం భారీగా నిధులు వెచ్చిస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లో అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాల ముగింపు వేడుకలు అట్టహాసంగా నిర్వహిస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోని రాజధానిలో నిర్వహించే సభకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మ హాజరవుతారన్నారు. ఇదే సమయంలో కిషన్ రెడ్డి నోటి వెంట ఏపీ రాజధాని ప్రస్తావన కూడా వచ్చింది. విశాఖపట్టణం రాజధాని ప్రాంతం అని, జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీగా మాధవ్‌ని ఆశీర్వదించి మళ్లీ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాధవ్ వంటి వారుంటే.. ఎక్కువ అభివృద్ధి జరుగుతుందని ఆకాంక్షించారు.. విశాఖలో మొదటి రోజు గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ సాగిస్తున్న పయనంలో ఏపీ కీలకమని, 975 కిలోమీటర్ల పొడవైన సుదీర్ఘ తీరప్రాంతం ఉన్న ఈ రాష్ట్రం భారత గ్రోత్ స్టోరీలో భాగస్వామ్యం అవుతుందని అన్నారు. దేశ లాజిస్టిక్ రంగంలో కీలక భాగస్వామ్యం కలిగి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పోర్టులన్నింటిని నాలుగు లేన్ల జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తామని.. రాష్ట్రం నుంచి వెళ్లేలా 5 గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారులను నిర్మిస్తున్నామని.. దీనికోసం రూ.30 వేల కోట్లు ఖర్చు అవుతుందని చెప్పారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక.. దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై ప్రత్యేక దృష్టి పెట్టామని, అందులో భాగంగానే 4200 కిలోమీటర్లున్న జాతీయ రహదారులను 8700 కిలోమీటర్లకు పెంచామని వెల్లడించారు.

## దళితులు అందరికీ ఉచిత విద్యుత్ ఇవ్వాలి....

కడప దళితులు ఏమాత్రం అభివృద్ధి చెంద కూడదని ఎక్కడ ఉన్నవారు అక్కడే ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుందని దీనిని ఎంత మాత్రం సహించేది లేదని దళితులు ఎక్కడ ఉన్నా కూడా మీరు ఇస్తామన్న 200 యూనిట్లు కెరెంట్ ఉచితంగా ఇవ్వాలని దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు నాగరాజు, వెంకటేశు డిమాండ్ చేశారు. శనివారం డీ జి హెచ్ పి ఎస్ కార్యాలయం నందు వారు విలేకరుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, దళితులను అన్ని విధాల ఆదుకుంటామని

వారిని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తామని చెప్పిన ప్రభుత్వం కరెంటు విషయంలో దళితులు ఏమాత్రం అభివృద్ధి చెందకూడదని వారు ఎక్కడి వారు అక్కడే ఉండాలని పొరపాటున దళిత కాలనీలో కాకుండా వేరే ప్రాంతాలలో నివాసాలు ఉంటే వారికి ఉచిత కరెంటు వర్తించదని చెప్పడం వెనకాల ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇతర ప్రాంతాలలో ఉంటే ఆదాయ మార్గాలు పెరుగుతాయా? దళితులు కాకుండా పోతారా? ఒకనాడు దళితులు ఊరి వెలుపల హరిజనవాడలో ఉండే వారిని ఇన్ని ఏళ్ల స్వతంత్ర రోజుల్లో ఇప్పటికీ కూడా దళితులు దళిత ప్రాంతాల్లోనే ఊరి వెలుపల ఉండాలని కోరటం ఇదేనా మీరు దళితులను అభివృద్ధి చేయడం అంటే అని ఆయన ప్రశ్నించారు. దళితులు ఎక్కడ ఉన్నా వారికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించాలని లేని పక్షాన గత ఎన్నికలలో వైసిపి విజయానికి కారకులైన దళితులు రానున్న ఎన్నికలలో వేరొకరిని చూసుకోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు.

# నానిపై సేనాని గర్జన

విజయవాడ, మార్చి 4,ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఇప్పటి నుంచే వేడెక్కాయి. రాజకీయాల్లో శాశ్వత శత్రుత్వం.. మిత్రుత్వం ఉండదంటారు. అయితే తాత్కాలికంగానైనా.. శాశ్వతంగానైనా కొందరు రాజకీయ నేతలు శత్రువులుగానే చూస్తుంటారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ విషయానికి వస్తే ఆయనకు వైసీపీ అధినేత జగన్ మీద కన్నా మాజీ మంత్రి పేర్ని నాని, గుడివాడ అమరనాథ్ ల పైనే ఎక్కువ ఆగ్రహం ఉంటుంది. ముఖ్యంగా పేర్ని నాని తాను కార్యక్రమం చేసిన కొద్ది సేపటికే మీడియా ముందుకు వచ్చి విమర్శలు చేస్తుంటారు. క్షణం కూడా ఆలస్యం చేయరు. పవన్ పై తన మాటలతో పేర్ని నాని విరుచుకుపడుతుంటారు. పవన్ చేసే ప్రతి వ్యాఖ్యకు పేర్ని నాని సూటిగా కౌంటర్ ఇస్తారు. అదే సామాజికవర్గం కావడంతో ఆయన అంటే జనసైనికులకు కూడా కోపమే. పేర్ని నాని కౌంటర్లను వైసీపీ సోషల్ మీడియాలో వైరల్ చేయడానికి ప్రయత్నిస్తుంది. పేర్ని నాని పై కూడా పవన్ కల్యాణ్ అవకాశం వచ్చినప్పుడల్లా విమర్శలు చేస్తుంటారు. ఇలా ఇద్దరి మధ్య బాగా గ్యాప్ పెరిగింది. అయితే వచ్చే ఎన్నికల్లో పేర్ని నానిని ఓడించాలన్నది జనసేనాని లక్ష్యంగానే కనిపిస్తుంది. తనపై విమర్శలు చేయడమే కాకుండా వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్న పేర్నినానిపై పవన్ కు ఉన్న ఆగ్రహాన్ని మనం బహిరంగంగానే చూస్తుంటాంసాధారణంగా జనసేన ఆవిర్భావ సభను మంగళగిరిలోనే నిర్వహిస్తూ వచ్చారు. కానీ ఈసారి అందుకు విరుద్ధంగా మచిలీపట్నంలో నిర్వహించాలనుకోవడం పేర్ని నానిని టార్గెట్ చేయడానికేనన్న కామెంట్స్ వినపడుతున్నాయి. మార్చి 14న జనసేన పదో ఆవిర్భావ దినోత్సవం జరుగుతుంది. ఈసారి మచిలీపట్నంలో జనసేన ఆవిర్భావ దినోత్సవం జరుగుతుందని పార్టీ రాజకీయవ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర తెలిపారు. ఈ సారి మచిలీపట్నంలో నిర్వహించడంలో మరో ప్రత్యేకత ఏమీ లేదు. కేవలం పేర్ని నానిని లక్ష్యంగా చేసుకుని జనసేన ఆవిర్భావ సభలను అక్కడే నిర్వహించాలని నిర్ణయించినట్లు కనపడుతుందని రాజకీయ విశ్లేషకులు సయితం అభిప్రాయపడుతున్నారు. పేర్ని నాని ఇలాకాలోనే జనసేనాని ఈ నెల 14న గర్జించబోతున్నారు. ఆయనపై ఎలాంటి విమర్శలు చేయనున్నారన్నది ఆసక్తికరంగా మారింది. పేర్ని నానిని వచ్చే ఎన్నికల్లో ఓడించడమే లక్ష్యంగా పవన్ పనిచేస్తారన్నది స్పష్టంగా తెలుస్తోంది. మార్చి 14వ తేదీన మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వారహి ద్వారా రోడ్డు మార్గంలో పవన్ కల్యాణ్ చేరుకుంటారు. దారిపొడవునా జనసేనానికి స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం మీద ఈసారి జనసేన ఆవిర్భావ సభలు మచిలీపట్నంలో జరుగుతుండం ఒక విశేషంగానే చూడాలి. మరి పవన్ చేసే ప్రతి విమర్శకు కౌంటర్ ఇచ్చే పేర్ని నాని ఈసారి తన ఇలాకాలో జరుగుతున్న సభలో వచ్చే విమర్శలకు ఏ రకంగా స్పందిస్తారన్నది చూడాల్సి ఉంది.

# క్లాస్ చెబుతూ హార్ట్ అటాక్



ఒంగోలు, మార్చి 4,సడెన్ హార్ట్ అటాక్‌లు మనుషుల ప్రాణాలు తీస్తున్నాయి. వారం వ్యవధిలోనే తెలుగు రాష్ట్రాల్లో కనిపిస్తున్న మరణాలు కంగారు పెట్టిస్తున్నారు. పని చేసుకుంటూనో.. జిమ్ చేస్తూనో.. పాఠాలు చెబుతూనే ప్రాణాలు గాల్లో కలిసి పోతుతన్నాయి. ఇందులో ఎక్కువ మంది 40 ఏళ్ల లోపు వారే కావడం ఆందోళన కలిగిస్తోంది. ప్రకాశం జిల్లా చీరాల మండలంలో ఓ ఉపాధ్యాయుడు పాఠాలు చెబుతూనే మృతి చెందాడు. వాకావాకా వారి పాలెం ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఈ ఘటన జరిగింది. ఉదయం బడికి హుషారుగా వచ్చిన టీచర్ పాఠాలు చెబుతూనే గుండె ఆగిపోయింది. ఆయన కుర్చున్న చోటే కూలబడిపోయి కన్నుమూశారు. వెంటనే స్పందించిన స్థానికులు ఆయన్ని ఆసుపత్రికి తరలించినా ప్రయోజనం లేకపోయింది. అప్పటికే ఆయన మృతి చెందినట్టు వైద్యులు చెప్పారు. దీంతో ఉపాధ్యాయుడితోపాటు పాఠశాల ఉన్న ఊరిలో కూడా విషాదఛాయలు అలుముకున్నాయి. ఛాతీలో నొప్పి రావడంతో కుప్పకూపోయిన ఓ విద్యార్థి నిమిషాల వ్యవధిలో కన్నుమూశాడు. మేడ్చల్ లోని సీఎంఆర్ కాలేజీలో ఈ విషాద ఘటన జరిగింది. అప్పటివరకూ తోటి విద్యార్థులతో ఎంతో సరదాగా గడిపాడు. కానీ కాలేజీ ఆవరణలో విద్యార్థి విశాల్ ఛాతీలో నొప్పి రావడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ఇది గమనించిన తోటి విద్యార్థులు, కాలేజీ సిబ్బంది ఆ విద్యార్థిని ఆస్పత్రికి తరలిస్తుండగా అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయింది. మార్గం మధ్యలోనే ఆ విద్యార్థి మృతి చెందాడు. ఇంజినీరింగ్ ఫస్టియర్ చదువుతున్న రాజస్థాన్ కి చెందిన విద్యార్థి విశాల్ ఆకస్మిక మరణంతో వారి ఇంట్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. హైదరాబాద్ లో ఓ కానిస్టేబుల్ వ్యాయామం చేస్తూ కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ ఘటన మరవక ముందే ఏపీలో అలాంటి ఘటనే జరిగింది. ఓ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ వ్యాయామం చేసేందుకు జిమ్ కు వెళ్లాడు. వర్కౌట్స్ చేస్తున్న సమయంలో అక్కడ కళ్లు తిరిగినట్లు అనిపించగా కొంత సమయానికే జిమ్ నుంచి బయటకు వచ్చేశాడు. అలా రాగానే ఆయనకు మూర్ఛ వచ్చింది. విషయం గుర్తించిన స్థానికులు సపర్యలు చేయగా.. స్పృహలోకి వచ్చాడు. ఈ క్రమంలో కార్డియాక్ అరెస్ట్ అయి కాసేపటికే ప్రాణాలు కోల్పోయాడు. ఫిబ్రవరి 23న పాత బస్తీలో ఓ పెళ్లి వేడుకలో వరుడిని రెడీ చేస్తుండగా ఓ వ్యక్తి కుప్పకూలిపోయాడు. కాలాపత్తార్‌లో మహమ్మద్ రబ్బాని అనే వ్యక్తి నివాసం ఉంటున్నాడు. పెళ్లి కొడుకు వద్దకు వచ్చి.. అతడి పాదాలకు పసుపు రాస్తుండగా ఉన్నట్టుండి కూర్చున్న చోటే కుప్పకూలిపోయి మరణించాడు. నిర్మల్ జిల్లాలోనూ ఇలాంటి ఘటనే జరిగింది. పెళ్లి బరాత్ లో డ్యాన్స్ చేస్తూ యువకుడు ఛాతీలో నొప్పి రావడంతో కుప్పకూలిపోయాడు. నిమిషాల వ్యవధిలో అతడు చనిపోయాడు. ఆపై హైదరాబాద్ లోనూ మరో ఘటన జరిగింది. బ్యాడ్మింటన్ ఆడుతూ 38 ఏళ్ల ఓ వ్యక్తి కుప్పకూలిపోయాడు. కార్డియాక్ అరెస్ట్ కావడంతో అతడు అక్కడికక్కడే చనిపోయిన ఘటన తెలిసిందే.హైదరాబాద్ రాజేంద్రనగర్ లో కార్డియాక్ అరెస్ట్ కు గురైన ఓ వ్యక్తి ప్రాణాన్ని ట్రాఫిక్ కానిస్టేబుల్ ఇటీవల కాపాడటం తెలిసిందే. నడి రోడ్డుపైనే ఓ వ్యక్తి తీవ్ర అస్వస్థతకు గురికాగా, ట్రాఫిక్ కానిస్టేబుల్ సీపీఆర్ చేసి ప్రాణాలు దక్కడంలో కీలక పాత్ర పోషించాడు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించి బస్సు దిగిన బాలాజీ అనే వ్యక్తికి గుండెపోటు వచ్చింది. ఎల్బీ నగర్ నుంచి బాలాజీ అనే వ్యక్తి ఆరంఘర్ వైపు ప్రయాణిస్తున్నాడు. ఆరంఘర్ చౌరస్తాలో దిగగానే బాలాజీ గుండెపోటుతో కుప్పకూలాడు. అతణ్ని గమనించి ట్రాఫిక్ కానిస్టేబుల్ రాజశేఖర్ వెంటనే సీపీఆర్ చేశారు. ఛాతీపై గట్టిగా పదే పదే ప్రెస్ చేసి బాలాజీ ప్రాణాన్ని రాజశేఖర్ కాపాడారు. అనంతరం బాలాజీని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# ప్రాణాలు తీస్తున్న అక్రమ సంబంధాలు

విజయనగరం, మార్చి 4, పచ్చని సంసారంలో చిచ్చుపెడుతున్నాయి అక్రమ సంబంధాలు. నిండునూరేళ్లు కలిసి ఉంటామని చెప్పుకున్న మాటలు వట్టి మాటలే అవుతున్నాయి. మధ్యలో వచ్చే వ్యక్తులపై వ్యామోహంతో.. పండంటి కాపురాలను కూల్చుకుంటున్నారు దంపతులు. ఈ అక్రమ సంబంధాలు.. కొన్ని సందర్భాల్లో ప్రాణాలను సైతం హరిస్తున్నాయి. పెద్ద పెద్ద పిల్లలు ఉన్న భార్య, భర్తలు సైతం ఇతరులపై మోజులో జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. వారి జీవితాలే కాకుండా, వారి పిల్లల భవిష్యత్‌ను కూడా నాశనం చేస్తున్నారు. తాజాగా వివాహేతర సంబంధం ఓ వ్యక్తి ప్రాణాలను తీసింది. ప్రియురాలి భర్తకు దొరక్కుండా ఉండేందుకు చేసిన ప్రయత్నం.. ఆ వ్యక్తి ప్రాణాలు గాల్లో కలిసేలా చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరంలో చోటు చేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.భర్త బయటకెళ్లడంతో ఆ ఇంటావిడ.. తన ప్రియుడిని పిలిపించుకుంది. ఇద్దరూ కలిసి గదిలో ఏకాంతంగా ఉన్నారు. ఇంతలో బయటకెళ్లాడనుకున్న భర్త సడెన్ ఎంట్రీ ఇచ్చాడు. దాంతో షాక్‌కు గురైన ప్రియుడు.. అతనికి దొరక్కుండా ఉండేందుకు ఇంటి బాల్కనీ నుంచి తప్పించుకునే ప్రయత్నం చేశాడు. అయితే, ఆ ప్రయత్నం విఫలమై.. బాల్కనీ నుంచి జారిపడ్డాడు. మూడో అంతస్తు నుంచి జారి పడటంతో.. తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని ఆస్పత్రికి తరలిస్తుండగా.. మార్గంమధ్యలోనే ప్రాణాలు కోల్పోయాడు.విజయనగరం జిల్లాకు చెందిన నాయుడు డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నాడు. అయితే, తను ఇంటర్ చదివే సమయంలో ఓ అమ్మాయిని ప్రేమించాడు నాయుడు. కానీ, ఆ అమ్మాయి తల్లిదండ్రులు ఆమెకు వేరే వ్యక్తితో వివాహం జరిపించారు. అయినప్పటికీ నాయుడు, అమ్మాయి తమ సంబంధాన్ని రహస్యంగా కొనసాగించారు. ఈ క్రమంలోనే తాజాగా తోటపాలెంలోని ప్రియురాలి ఇంటికి వెళ్లాడు నాయుడు. ఆమె భర్త లేకపోవడంతో ఇంటికి వెళ్లి ఆమెతో ముచ్చటించాడు. అయితే, అంతలోనే ఆమె భర్త ఇంటికి వచ్చాడు. భయపడిపోయిన నాయుడు.. బాల్కనీ నుంచి కిందకు దిగి పారిపోయేందుకు ట్రై చేశాడు. అయితే, మూడవ అంతస్తులో ఉన్న ఈ బాల్కనీ నుంచి జారి కిందపడిపోయాడు నాయుడు. తీవ్రంగా గాయపడిన నాయుడిని ఆస్పత్రికి తరలించారు. అయితే, మార్గం మధ్యలోనే అతను ప్రాణాలు కోల్పోయాడు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సుప్రియను పిల్లలు పెద్దమ్మా... అని పిలుస్తారట

విజయనగరం, మార్చి 4, కనీవినీ ఎరుగని రీతిలో 12 ఏళ్ళ పాటు గృహనిర్బంధంలో నరక యాతన అనుభవించిన విజయనగరం సుప్రియ కేసులో సంచలన విషయాలు వెలుగుచూశాయి. ఈ కేసులో వెలుగు చూస్తున్న రోజుకో కొత్త విషయం ఆడపిల్లల పట్ల వివక్షకు పరాకాష్టగా మారింది. నిజానికి అసలు సుప్రియ బతికుందా? లేదా? ఉంటే ఇన్నేళ్ళల్లో ఆమెకి ఎందరు పిల్లలు? వాళ్లెలా ఉన్నారనే విషయం కూడా పుట్టింటికి తెలియనివ్వలేదు సుప్రియ భర్త, అత్త. పుట్టింటి నుంచి ఎవరెళ్ళినా తిట్లు?శాపనార్థాలతో పోలీసులను సైతం హడలెత్తించారు.లాయర్ అన్న ముసుగు భర్త మధుబాబుకి బాగా ఉపయోగపడింది. అదే ముసుగులో తన తల్లితో కలిసి మధుబాబు సుప్రియకి ప్రత్యక్ష నరకం చూపించారు. ఆమెకు అన్నం కూడా పెట్టకుండా ముప్పతిప్పలు పెట్టిన దయనీయమైన ఘటన తవ్వేకొద్దీ మధుబాబు అరాచకాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఆడపిల్లలంటే హీనమైనదనే ఓ దుర్మార్గపు ఆలోచన ఆ ఇంటిని ఓ మూఢత్వంలోకి నెట్టేసింది. అందరూ తినగా మిగిలితే ఓ పూట తినాలి. లేదంటే ? ఆకలితో అలమటించాలి? కడుపులో పేగులు మెలితిప్పినా బయటపడకూడదు. ఇంట్లో వాళ్లు బయటి నుంచి ఏదైనా తెచ్చుకున్నా అది టచ్ చేసే పనేలేదు. ముట్టుకుంటే సుప్రియకు నరకమే? దానికి మనిళ్ళల్లో ఆడపిల్లలు? బయటి పదార్థాలు తినకూడదంటూ ఆంక్షలు.పిల్లలను తల్లి దగ్గర ఉంచాలని కోర్టు చెప్పినా ఫలితం లేకుండాపోయింది. 12 ఏళ్ళ గృహనిర్బంధం తరువాత ఒంటరిగానే ఇంటికి చేరింది సుప్రియ. సుప్రియ దగ్గరకు వెళ్ళడానికి పిల్లలు అంగీకరించకపోవడం ఈ కేసులో మరో విషాదం. అంతేకాదు? అసలు పిల్లలు కూడా సుప్రియని అమ్మా అని పిలవకుండా?పెద్దమ్మా అని పిలుస్తుండడం మరో విచిత్రం.

# ఏపీలో ప్రతిభ గల యువత

విశాఖపట్టణం, మార్చి 4, విశాఖపట్టణం వేదికగా నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ చారిత్రాత్మక విజయం సాధించిందని మంత్రి గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్ కేవలం మాటల మనిషి కాదని.. చేతల మనిషి అని.. ఈ సమ్మిట్‌తో అది మరోసారి నిరూపితమైందని అన్నారు. సీఎం జగన్ దార్శనికతతో పారిశ్రామికంగా ముందడుగు వేస్తున్నామని చెప్పారు. వివిధ దేశాల నుంచి ప్రసిద్ధ సంస్థలు జీఐఎస్‌కు వచ్చాయని, రెండు రోజుల సదస్సులో? విలువైన చర్చలు జరిగాయని వెల్లడించారు. పారిశ్రామికవేత్తల అంచనాలకు తగినట్టు ప్రభుత్వం సహకారం అందిస్తోందన్నారు. సీఎం వైఎస్ జగన్ క్రెడిబిలిటీ గల నాయకుడని, పారిశ్రామికవేత్తల అభిప్రాయాల అధారంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ నెంబర్‌వన్ అయ్యిందని చెప్పారు. ఏపీలో పలు రంగాల్లో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్న ఆయన.. నేడు ఏపీకి వస్తున్నవన్నీ రియలిస్టిక్ ఇన్వెస్ట్‌మెంట్స్ అని తెలిపారు. పారిశ్రామిక దిగ్గజాలు చెప్పిన మాటలను ప్రతిపక్షాలు అవగాహన చేసుకోవాలని సూచించారు. ప్రతి ఎంవోయూ పారదర్శకంగా రూపొందిందని, మూడేళ్లలో 89 శాతం ఎంవోయూలు వాస్తవరూపం దాల్చాయని చెప్పుకొచ్చారు.ఇదే సమయంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఏపీకి పారిశ్రామిక అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, జీఐఎస్‌లో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. దేశంలో అంతర్జాతీయ రహదారులు నిర్మిస్తున్నామని, ప్రపంచ ఆర్థికప్రగతిలో భారత్ కీలకమని ఐఎంఎఫ్ ప్రకటించిందని అన్నారు. ప్రతిభగల యువత ఏపీలో ఉందని, నైపుణ్యం గల మానవ వనరులు ఏపీ సొంతమని పేర్కొన్నారు. అటు.. సీఎం జగన్ సమర్థవంతమైన నాయకత్వం వల్లే రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయని మంత్రి రోజా అన్నారు. ప్రజలు సీఎం జగన్‌పై పెట్టుకున్న నమ్మకానికి ఇది నిదర్శనమని, పారదర్శకమైన పాలన వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. ఇక మంత్రి సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ.. జీఐఎస్‌లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. దేశంలో విశాఖ ప్రత్యేక నగరంగా నిలిచిందని, విశాఖ కేంద్రంగా పలు కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమైన విషయమని అన్నారు. శతాబ్దాలుగా భారత్‌లో విశాఖ కీలకంగా ఉందన్న ఆయన.. ఏపీ వేగంగా అభివృద్ధి చెందడానికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. విశాఖ పోర్టు అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని తెలియజేశారు.

## యాచకులకు భోజన పొట్లాలు పంపిణీ.....

కడప మనము బ్రతకడమే బ్రతుకు కాదని మన చుట్టూ ఉన్న పేదలను యాచకుల కడుపు నింపి వారిని బ్రతికించలని, శాంతి సేవా సొసైటీ సభ్యులు అయ్యిరి రమేష్ బాబు అన్నారు.తన కుమారుడి 2,వ పుట్టినరోజు సందర్భంగా శాంతి సేవా సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని యాచకులకు భోజనం పొట్లాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లల పుట్టినరోజులు అంగరంగ వైభవంగా వేలకు వేల రూపాయలు ఖర్చు చేసి కుటుంబ సభ్యులతో జరుపుకోవడం కన్నా, ఒక పూట తిండి గడిస్తే మరో పూట ఎలా అని ఎదురుచూసే యాచకులు మన చుట్టూ ఎందరో ఉన్నారని అలాంటి వారి కడుపు నింపితే మనకు మన బిడ్డలకు సకల ఆశీర్వాదాలు దీవెనలు వస్తాయని దానధర్మాల ద్వారా సంతృప్తి కలుగుతుందని ఆయన అన్నారు.

# ఇప్పటంలో మరోసారి కూల్చివేత

గుంటూరు, మార్చి 4 గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం పరిధిలోని ఇప్పటంలో రెండో దఫా ఇళ్ళ తొలగింపు ప్రారంభం అయ్యింది. గతంలో కొన్ని ఇళ్ళను తొలగించిన అధికారులు మరోసారి ఇళ్ళను కూల్చేందుకు చర్యలు తీసుకోవటంపై స్థానికులు మండిపడుతున్నారు.అక్రమంగా తమ ఇళ్ళను తొలగిస్తున్నారంటూ ఇప్పటం గ్రామంలోని స్థానికులు ఆందోళనకు దిగారు. స్థానికులకు టీడీపీ, జనసేన నేతలు మద్దతు తెలిపారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి , ఆందోళన చేస్తున్న పలువురిని అదుపులోకి తీసుకున్నారు. కావాలని తమపై కక్షతో ఆక్రమణలను తొలగిస్తున్నారంటూ బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగానే ఆక్రమణలను తొలగిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. నోటీసులు ఇచ్చిన తరువాతనే ఇంటి ముందు ఉన్న నిర్మాణాలను తొలగిస్తున్నామని, ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకుంటున్నామని ప్లానింగ్ అధికారి లక్ష్మి దొర మీడియాకు తెలిపారు. అయితే తమకు ఎటువంటి నోటీసులు ఇవ్వలేదని స్థానికులు కొందరు చెబుతున్నారు. ఇంత కాలం లేని అభివృద్ధి ఇప్పుడే గుర్తుకు వచ్చిందా అంటూ బాధితులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటం ఇళ్ళను కొల్పొతున్న బాధిత కుటుంబ సభ్యులు అధికార పార్టీ పై ఆరోపణలు చేస్తున్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని అనేక చోట్ల అక్రమ కట్టడాలు ఉన్నాయని వాటిని తొలగించకుండా, అనేక సంవత్సరాలుగా నివాసం ఉండే వారిపై కక్ష పెంచుకుని తొలగిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. డాన్‌బాస్కో ఎదురుగా గతంలో తొలగించిన ఇళ్ళను తిరిగి కొందరు అధికార పార్టీకి చెందిన వారి సహాయ, సహాకారాలతో నూతన నిర్మాణాలు చేసుకున్నారని స్థానికులు అంటున్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులకు అందరూ సహాకరం ఉంటుంది కానీ ఇలా కక్ష సాధింపు చర్యలు తీసుకుంటే రాబోయే రోజుల్లో కచ్చితంగా సమాధానం చెప్పేందుకు సిద్ధం అంటున్నారు. రోడ్డు విస్తరణకు స్థలం అవసరం అయితే, అధికారులు ముందస్తుగా చర్చలు జరిపి చర్యలు తీసుకునే వీలుందని, అయితే ఎటువంటి సమాచారం లేకుండా నిర్మాణాలను తొలగించటంపై మండిపడుతున్నారు. ప్రత్యామ్నాయం చూపి తొలగింపు చేయాలని, స్థానికులు కోరుతున్నారు.ఇంటి ప్లాన్లను అతిక్రమించి ప్రహరీ గోడలు నిర్మించారని అధికారులు వాటి కూల్చివేతను చేపట్టారు. 12 ఇళ్ల ప్రహరీ గోడలను నగరపాలక సంస్థ అధికారులు రెండు జేసీబీల సాయంతో కూలగొట్టారు. కూల్చివేతలను అడ్డుకొంటూ గ్రామస్థులు నిరసన వ్యక్తం చేయడమే కాకుండా ఆందోళన వ్యక్తం చేశారు. అయినప్పటికీ నిరసనల మధ్యే సిబ్బంది కూల్చివేతలను కొనసాగించారు. ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీగా పోలీసులు మోహరించారు. గ్రామ సరిహద్దుల్లో పహారా పెట్టారు. గ్రామంలోకి వచ్చేవారిని తనిఖీ చేసి, వారి వివరాలను నమోదు చేసుకొని గ్రామంలోకి అనుమతిస్తున్నారు.ఏపీలో ఇటీవల కాలంలో రాజకీయంగా వేదికగా మారిన గ్రామం ఎదైనా ఉందంటే అది ఇప్పటం గ్రామం మాత్రమే. గుంటూరు జిల్లా పరిదిలోని మంగళగిరి, తాడేపల్లి నగర పాలక సంస్ద పరిధిలో ఉన్న ఈ గ్రామంలోనే ఇటీవలే జనసేన పవన్ కళ్యాణ్ పార్టీ వ్యవస్థాపక సభను కూడా పెద్ద ఎత్తున నిర్వహించారు. వాస్తవానికి జనసేన వ్యవస్థాపక సభను నిర్వహించేందుకు గుంటూరు, విజయవాడ ప్రాంతాల్లో చాలా చోట్ల స్థలాలను జనసేన నాయకులు పరిశీలించారు. అయితే అధికార పార్టీ అడ్డంకులు, అధికారుల బెదిరింపులతో సభ నిర్వహించేందుకు భూమి కూడా దొరకని పరిస్దితుల్లో ఆఖరి నిమిషంలో ఇప్పటం గ్రామంలో జనసేన సభకు భూములు ఇచ్చారు. దాదాపుగా 14ఎకరాల స్దలంలో జనసేనాని పవన్ సభను నిర్వహించారు.

# ఓటుతో బుద్ధి చెప్పాలి: తిక్కారెడ్డి

## తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల రెడ్డి నీ గెలిపించండి గ్రాడ్యుయేట్ ఓటర్లు జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి



కౌతాళం : ఓటర్లు ఓటుతో జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ తిక్కారెడ్డి ఓటర్లను కోరారు. శనివారం జిల్లా ఉపాధ్యక్షులు చేన్న బసప్ప స్థానిక నివాసంలో భారీగా టిడిపి సమావేశాలు నిర్వహించారు. కౌతాళం మండలం కేంద్రం లో జిల్లా ఉన్నత పాటశాలల్లో, హైస్కూలు, ప్రతిభ స్కూల్, కస్తూరిబా గాంధీ స్కూలు ఎమ్మార్వో ఆఫీస్ నందు పాలకుర్తి తిక్కా రెడ్డి మరియు ఎన్నికల అబ్జర్వర్ భీమవరం కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ మార్చి13న జరిగే విద్యావంతుడైన పశ్చిమ రాయలసీమ పట్టబద్రులైన తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయనున్న భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మీా మొదటి (1)ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్స్ ఓటర్లకు పాలకుర్తి తిక్కారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప, క్లస్టర్ ఇంచార్జి వెంకటపతి రాజు,రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడు, రమేష్ గౌడ్, బాపురం వెంకట్ రెడ్డి,రామాంజనేయులు, శివమూర్తి, రహిమన్, ఉపాధ్యక్షులు మంజునాథ్ దని,దిద్ది ఉసేని, నభి సాబ్,తిక్కయ్య,గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణులను సంరక్షించుకుందాం

## బద్వేలు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మధు బాబు

బద్వేలు జిల్లా అటవీశాఖ అధికారి శ్రీ పి.సందీప్ రెడ్డి అదేశాలమేరకు. బద్వేలు అటవీ క్షేత్రాధికారి సి.మధుబాబు ఆధ్వర్యంలో వత్తిమడుగు సెక్షన్ బ్రాహ్మణ పల్లె సెక్షన్ సిబ్బంది నంది పల్లె విశ్వశాంతి పాఠశాల బద్వేలు బాలుర ఉన్నత పాఠశాల "ప్రపంచ వణ్యప్రాణుల దినోత్సవం" కార్యక్రమాన్ని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు అడవులు అడవిలో నివసించే వణ్యప్రాణుల గురించి వాటి ప్రాముఖ్యత అడవులకు నిప్పు పెట్టడం వల్ల కలిగే నష్టాలను తద్వార మానవాలికి కలిగే నష్టాలను గురించి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ర్యాలీ ద్వారా ప్రజలను చైతన్య వంతులను చేయడానికి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శేషయ్య ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు శ్యామ్ సుందర్, సువర్ణ కుమార్,రాజేశ్ రెడ్డి, రెడ్డెమ్మ, పుష్ప రాజ్ ఏ బి ఓ లు అక్బర్,సుంకయ్య , శాంతి ప్రసన్న, మున్నాఫ్, షాజహాన్ లు పాల్గొన్నారు.

# నేషనల్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు విప్రో కంపెనీలో ఉద్యోగాలు

## నేషనల్ విద్యాసంస్థల అధినేత డా.యస్.ఇంతియాజ్

నంద్యాల:-నేషనల్ డిగ్రీ కళాశాల నుండి 45 మంది తృతీయ సంవత్సరం విద్యార్థులు ప్రముఖ బహుళజాతి సంస్థ విప్రో కంపెనీలో ఉద్యోగాలు సాధించినట్లు నేషనల్ విద్యాసంస్థల అధినేత డా.యస్.ఇంతియాజ్ అహ్మద్ తెలిపారు. కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను అభినందించిన ఆయన మాట్లాడుతూ 2023 విద్యా సంవత్సరంలో తమ కళాశాలలో 5వ సెమిస్టర్ డిగ్రీ



చదువుతున్న బి.సి.ఏ., బి.యస్.సి.(కంప్యూటర్ సైన్స్) విద్యార్థులు విప్రో కంపెనీ ఆన్లైన్ ద్వారా నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో వివిధ దశలను దాటి 45 మంది విప్రో నుండి ప్రోగ్రామర్ ట్రైనీలుగా నియమకపత్రాలను పొందినట్లు తెలిపారు. వీరు విప్రో కంపెనీలో ఉద్యోగంతో పాటు బిట్స్ పిలాని నుండి నాలుగు సంవత్సరాలు ఎం.టెక్. కోర్సును ఉచితంగా విప్రో సౌజన్యంతో పూర్తి చేసే అద్భుత అవకాశం కల్పించబడుతుందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వివిధ బహుళ జాతి సంస్థలు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలయందు తమ కళాశాలకు చెందిన వేలాది మంది విద్యార్థులు సాఫ్ట్వేర్ ఉద్యోగాలు సాధించి, తమ కళాశాల కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపజేయడం జరిగింది. త్వరలో వారందరూ కూడా ఉద్యోగాలకు ఎంపికవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపికైన విద్యార్థులు మాట్లాడుతూ తమ కళాశాల యాజమాన్యం మరియు ప్లేస్మెంట్ సెల్ అందించిన నిరంతర ప్రోత్సాహంతోనే ఈ విజయాలను సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డి.వేణుగోపాల్, ప్లేస్ మెంట్ అధికారి సాయికుమార్ లు పాల్గొన్నారు.

# ఈ నెల మార్చి 4 నుండి 11 వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## మహిళలకు మహిళా చట్టాలపై, వాటి వినియోగం పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలి:మూడవ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ జడ్జి వై వీర్రాజు

తిరుపతి, మార్చి04: ఈ నెల మార్చి 4 నుండి 11 వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు మూడవ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ జడ్జి వై వీర్రాజు వారు తెలిపారు.శనివారం ఉదయం స్థానిక మూడవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కార్యాలయంలో



ఏర్పాటుచేసిన సమావేశంలో మండల న్యాయ సేవాధికార సంస్థ తిరుపతి న్యాయమూర్తి గారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు ఈ నెల మార్చి 4వ తేదీ నుండి 11 వ తేదీ వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు నిర్వహించడానికి నిర్ణయించామని, ఈ సందర్భంగా మహిళలకు సంబంధించిన చట్టాలు వాటి అమలుపై గ్రామ స్థాయి వరకు మహిళలలో అవగాహన కల్పించే దిశలో ప్యానెల్ లాయర్స్, పారా లీగల్ వాలంటీర్లను కలిపి టీంలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఒక పారా లీగల్ వాలంటీర్ ఒక స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి కానీ ఉంటూ వారితో పాటుగా ఒక ప్యానెల్ లాయర్ ఒక టీమ్ గా గ్రామ స్థాయిలో పర్యటించి మహిళలకు మహిళా చట్టాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. అలాగే మండల న్యాయ సేవాధికార సంస్థ తిరుపతి వారు కూడా మహిళలకు మహిళా చట్టాలపై మహిళా విశ్వ విద్యాలయాలలో కళాశాలల్లో అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు.అందులో భాగంగానే నేడు ప్యారా లీగల్ వాలంటీర్, ప్యానెల్ అడ్వకేట్ వారిని పిలిచి సమావేశం ఏర్పాటు చేసి వారం రోజులపాటు చేపట్టాల్సిన కార్యక్రమాలపై మరియు మహిళా చట్టాలపై అవగాహన కల్పించి ప్రణాళికలు రూపొందిస్తున్నాం అని అన్నారు. మహిళా కళాశాలల్లో ఇలాంటి క్యాంపులు గతంలో కూడా ఏర్పాటు చేసి ర్యాగింగ్, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, వారికి ఉన్నటువంటి హక్కులు, చట్టాలు ఏం చెబుతున్నాయి అనే వాటిపై మహిళలకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. పరిశ్రమలు ఉన్న ప్రాంతాలలో కూడా మహిళల రక్షణకు చట్టాలపై మరియు వాటి వినియోగంపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. మీడియా దీనికి సహకరించి మహిళా చట్టాలపై చేపడుతున్న అవగాహన కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం స్వాధీనం...

## తుగ్గలి ఎస్సై మల్లికార్జున



తుగ్గలి:అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు తుగ్గలి ఎస్సై మల్లికార్జున తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మల్లికార్జున విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు శనివారం రోజున ఉదయం సుమారు 7:30 గంటల సమయమప్పుడు మండల పరిధిలోని ఎద్దులదొడ్డి గ్రామం ఎద్దులదొడ్డి రైల్వే గేటు సమీపంలో రామలింగాయపల్లె గ్రామానికి చెందిన ముంగ సుంకన్న(36) సన్నాఫ్ రాముడు,ముంగ సువర్ణ(28) వైఫ్ ఆఫ్ సుంకన్న,రాగిరి రవణమ్మ (28) డాటర్ ఆఫ్ శివన్న మరియు రాగిరి శివమ్మ (28) వైఫ్ ఆఫ్ లేట్ రాజేష్ లు కర్ణాటక రాష్ట్రం బళ్ళారి నుండి తీసుకువస్తున్న 480 ఒరిజినల్ ఛాయిస్ డీలక్స్ విస్కీ 90 ఎం.ఎల్ టెట్రా ప్యాకెట్లను రైలు మార్గం ద్వారా తీసుకుని వచ్చి ఆటో కోసం వేచి చూస్తుండగా ఖచ్చితమైన సమాచారం మేరకు తుగ్గలి పోలీస్ సిబ్బందితో దాడులు నిర్వహించి వారి వద్ద ఉన్న మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని,నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున తెలియజేశారు. నలుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు తుగ్గలి ఎస్.ఐ మల్లికార్జున తెలియజేశారు.మండల పరిధిలో ఎవరైనా మద్యంను తరలించినా,విక్రయించిన వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలప్రచారంలో :- వేల్పులగోపాల్ భారతీయజనతాపార్టీ

కర్నూలుజిల్లా కోడుమూరు అసెంబ్లీ గూడూరు నగరం నందు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్ర నగరూరుకి మొదటి ప్రాదాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోడుమూరు అసెంబ్లీ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి చంద్రమౌళి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ మాట్లాడిన ఈకార్యక్రమంలో వేల్పులగోపాల్ మురళినాయుడు మోహన్ రెడ్డి మల్లేష్ నాయుడు రాజేష్ శంకర్ పరశు రామ్ రామాంజనేయులు మధుతారక్ హరి 13 తేదీ జరుగు మొదటి ప్రాధాన్యత ఓటువేసి వేయించి గెలిపించాలని కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు భారతీయజనతాపార్టీ దేశంలోనే అత్యధిక రాష్ట్రాలు కలిగిన రాష్ట్రంగా అవతరించింది కనుక మన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకొని మన రాష్ట్రాన్ని కూడ ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నామన్నారు.



# మార్చి నెలలో మెగా హీరోల దండయాత్ర

టాలీవుడ్లో ఈ మధ్య కాలంలో కొత్త సినిమాల విడుదల కంటే.. పాత సినిమాల రీ రిలీజ్ల ట్రెండ్ సాగుతుంది. మహేష్ బాబు పోకిరి సినిమాతో మొదలైన ఈ ట్రెండ్ ... కొనసాగుతూనే ఉంది. గతేడాది పవన్ కళ్యాణ్ జల్సా ఖుషి సినిమాలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. సందర్భాన్ని బట్టి ప్రతి హీరో తమ పాత సినిమాలను రీ రిలీజ్ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.ఇక ఈ నెల మొత్తం మెగా హీరోలు దత్తత తీసుకుంటున్నారని తెలుస్తుంది. ఇప్పటికే మార్చ్ 4న జూనియర్ ఎన్టీఆర్ అదుర్స్ రీ రిలీజ్ అవుతుండగా... అదే రోజు మెగాస్టార్ చిరంజీవి




గ్యాంగ్ లీడర్ సినిమా కూడా రీ రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేశారు. 32 ఏళ్ల నాటి సినిమా కావడంతో 4ఐ ప్రింట్ కోసం దర్శక నిర్మాతలు బాగానే ఖర్చు పెట్టారని తెలుస్తోంది. ఇక ఇదే నెలలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు ఉంది. ఈనెల 27న రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మగధీర సినిమాను రీ రిలీజ్ చేసేందుకు గీత ఆర్ట్స్ సన్నాహాలు చేస్తుంది.రామ్ చరణ్ తన రెండవ సినిమాను రాజమౌళి తెరకెక్కించిన విషయం తెలిసిందే. 2009లో విడుదలైన మగధీర చిత్రం బాక్స్ ఆఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధించింది. అప్పట్లోనే 75 కోట్లకు పైగా షేర్ వసూలు చేసి సౌత్ ఇండియన్ సినిమా రికార్డులను బ్రేక్ చేసింది. ఈ సినిమాను మార్చి 27న రీ రిలీజ్ చేయబోతున్నారు.అల్లు అర్జున్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ కాంబినేషన్లో వచ్చిన చిత్రం దేశముదురు. మాస్ కమర్షియల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన ఈ చిత్రం బాక్స్ ఆఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధించింది అయితే ఈ చిత్రాన్ని కూడా మార్చి లోనే రిలీజ్ చేయనున్నారట. ఒకవేళ కుదరని పక్షంలో బన్నీ బర్త్ డే సందర్భంగా ఏప్రిల్ 8న రీ రిలీజ్ చేయనున్నారట.ఇక ఇదే మార్చిలో పవన్ కళ్యాణ్ గబ్బర్ సింగ్ కూడా రీ రిలీజ్ చేయనున్నారట. మార్చి 24న గబ్బర్ సింగ్ సినిమాను రిలీజ్ చేసేందుకు నిర్మాత బండ్ల గణేష్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. మొత్తానికి మార్చి నెల మెగా హీరోలు రీ రిలీజ్ పేరిట దండయాత్ర చేయబోతున్నారు.




# 'పఠాన్' వివాదంపై దీపిక సంచలన వ్యాఖ్యలు!

'పఠాన్' చిత్రంలో బేషరమ్ సాంగ్ వివాదం దేశ వ్యాప్తంగా ఎంత సంచలమైనందో తెలిసిందే. సోషల్ మీడియాలో వార్ తో పాటు..రాజకీయంగానూ బేషరమ్ పెద్ద దుమారమే సృష్టించింది. ఆ పాటలో దీపికా పదుకొణె బికినీ రంగుపై భాజాపా నేతలు భగ్గుమనడం....ప్రతిపక్షాలు దీపికకు అండగా



నిలబడటం వంటి సన్నివేశాలు కాక పుట్టించాయి. రిలీజ్ వరకూ ఒకటే వేడి కొనసాగింది. అయినా బాద్ షా మాత్రం ఎక్కడా కింగలేదు.ఆయనకు మద్దతుగా దీపిక సైతం అంతే బలంగా నిలబడింది. వివాదం పతాక స్థాయికి చేరిన తరుణంలోనూ దీపక ఎక్కడ స్పందించలేదు. సోషల్ మీడియా కామెంట్లను పట్టించుకోలేదు. పార్టీలను ఖాతరు చేయలేదు. నా తప్పేముంది? పాటలో అలా నటించాలని సీన్ డిమాండ్ చేయడంతో నటించాను అన్న వైఖరిని మౌనంగానే ప్రదర్శించింది.ఇక రిలీజ్ తర్వాత 'పఠాన్' బాలీవుడ్ బాక్సాఫీస్ కి ఊపిరి పోసిన సంగతి తెలిసిందే. 1000 కోట్ల వసూళ్లతో బాలీవుడ్ కి ఊపు తీసుకొచ్చింది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో దీపిక బేషరమ్ సాంగ్ వివాదంపై తనదైన శైలిలో స్పందించింది.'నేను క్రీడాకారుల కుటుంబం నుంచి వచ్చాను. కాలేజీ రోజుల వరకూ నేను పెద్ద క్రీడాకారిణినే. ఎలాంటి పరిస్థితినైనా..సంక్షోభానైనా ఎదుర్కోనే ధైర్యం క్రీడలు కల్పిస్తాయి. అందుకే పఠాన్ వివాదం సమయంలో నేను స్పందించలేదు. ఆ ఘటన నన్ను ఎక్కడా కదిలించలేదు. షారుక్..నేను మధ్యతరగతి కుటుంబాల నుంచి పరిశ్రమకి వచ్చిన వాళ్లం. ఎన్నో కలలతో ..ఫ్యాషన్ తో ఈ రంగంలోకి వచ్చాం.ఆ స్థాయి నుంచి వచ్చిన వారు ఎలాంటి సమస్యనైనా ఎదుర్కుని నిలబడగలరు. పైగా సినిమా రంగంలో ఇలాంటివి సర్వసాధరణంగా చోటు చేసుకుంటాయి. ప్రతీ విషయానికి స్పందించాల్సిన పనిలేదు. అలా చేస్తే జీవితంలో ముందుకెళ్లలేం. ఈ రంగంలో ఎన్నో అవమానాలు ఎదురవుతుంటాయి. అవన్నీ జర్నీలో భాగమనుకోవాలి. అప్పుడే ముందుకెళ్లగలం. అనుభవాలన్ని మనిషిని ఉక్కులా మార్చుతాయి' అని తెలిపింది. వివాదాలపై దీపిక ఎప్పుడు తనదైన మార్క్ వేస్తుంది. ఆ మధ్య 'గెహ్రాయాన్' చిత్రంలో బోల్డ్ గా నటించడంపై విమర్శలు ఎదుర్కున్న సంగతి తెలిసిందే. సినిమా రిలీజ్ అయిన కొన్ని రోజుల తర్వాత తనదైన విమర్శలకు కౌంటర్ వేసింది.

# మహిళల ఐపీఎల్ 2023.. తొలి మ్యాచ్‌లో గెలుపెవరిది..?



తొట్టతొలి మహిళల ఐపీఎల్ (చిఖఒ) ప్రారంభానికి సర్వం సిద్ధమైంది. ఇవాళ (మార్చి 4) సాయంత్రం 7:30 గంటలకు ముంబైలోని డీవై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీ వేదికగా 2023 చిఖఒ ఇనాగురల్ మ్యాచ్ ప్రారంభమవుతుంది.ఈ మ్యాచ్‌లో ఐపీఎల్ డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ జెయింట్స్.. ఐదుసార్లు ఐపీఎల్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్‌తో తలపడనుంది. గుజరాత్ జెయింట్స్‌కు బెత్ మూనీ సారథ్యం వహిస్తుండగా.. ముంబై ఇండియన్స్‌కు హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వం వహిస్తుంది.ఈ మ్యాచ్‌లో ఏ జట్టుకు విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయనే విషయాన్ని పరిశీలిస్తే.. గుజరాత్‌తో పోలిస్తే, ముంబైకే గెలిచే అవకాశాలు అధికంగా ఉన్నాయన్న విషయం స్పష్టమవుతోంది. గుజరాత్ టీమ్‌లో కెప్టెన్ మూనీ, యాష్లే గార్డెనర్, అనాబెల్ సదర్లాండ్, స్నేహ్ రాణా, హర్లీన్ డియోల్, సబ్బినేని మేఘన గుర్తింపుగల స్టార్ ప్లేయర్లు కాగా.. ముంబై జట్టులో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, నాట్ సీవర్-బ్రంట్, అమేలియా కెర్ర్, పూజా వస్త్రాకర్, యాస్తికా భాటియా, హీథర్ గ్రాహం, ఇసాబెల్ వాంగ్, హేలీ మాథ్యూస్ ఆకాశమే హద్దుగా చెలరేగే అవకాశాలు అధికంగా ఉన్నాయి.ముఖ్యంగా ముంబై టీమ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్, నాట్ సీవర్-బ్రంట్, అమేలియా కెర్ర్, పూజా వస్త్రాకర్, యాస్తికా భాటియా సంచలన ప్రదర్శనలు నమోదు చేసే ఛాన్స్ ఉంది. ఇటీవలికాలంలో వీరి ఫామ్‌ను బట్టి చూస్తే.. ఈ ఐదుగురిని ఆపడం కష్టమని సుస్పష్టమవుతుంది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190